



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 14-6-2025 పేజీలు: 16


## జీవీఎంసీ ఛీఫ్ ఇంజనీర్‌గా
# పల్లంరాజు



**విశాఖపట్నం, జూన్ 13, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన ఇంజనీరుగా జి.వి. పల్లంరాజు శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. మే 31వ తేదీన జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ గా ఉన్న పి. శివప్రసాద రాజు ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న జి.వి.పల్లంరాజు ను పూర్తి అదనపు బాధ్యతలతో (ఎఫ్.ఎ.సి) జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ గా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్ బాబు ఉత్తర్వులను జారీ చేశారు.

## యోగా దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు



2వ పేజీలో




## వీఎంఆర్డీఏలో
# రెవెన్యూ కింగ్

- చైర్‌పర్సన్ బందువునంటూ దోపిడీ
- లీజులు తగ్గిస్తానంటూ దుకాణదారుల నుంచి అక్రమ వసూళ్లు
- కైలాసగిరి, వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో లీజు వసూళ్లలో దందా
- విషయం తెలుసుకున్న చైర్‌పర్సన్.. ఛాంబర్‌కు పిలిపించి అక్షింతలు?

**వీఎంఆర్డీఏలో ఒక రెవెన్యూ కింగ్ రెచ్చిపోతున్నారు. చైర్‌పర్సన్ బందువునంటూ చెలరేగిపోతున్నాడు. షాపుల లీజులు తగ్గించేలా చేస్తానంటూ దందా నడిపిస్తున్నాడు. లీజులు పెరగకుండా ఉండేందుకు దుకాణదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నాడు. ఆక్షన్స్‌లో కూడా తనకు కావాల్సిన వారికి షాపుల దక్కేలా చక్రం తిప్పుతున్నాడు. సంస్థ ఆదాయానికి గండికొడుతున్నాడు. ఏళ్ల తరబడి ఒకే చోట విధులు నిర్వర్తిస్తూ రెండు చేతులా సంపాధిస్తున్నా.. అధికారులు మాత్రం చూసీచూడనట్లు వదిలేస్తుండడం గమనార్హం.**



**(మేజర్ న్యూస్, బ్యూరో)**

వీఎంఆర్డీఏకు చెందిన షాపులు, వాణిజ్య సముదాయాలు, కల్యాణమండపాల లీజులను వసూలు చేసే బాధ్యతలను అధికారులు కొంత మంది అప్పగించారు. ఇందులో కైలాసగిరిలో ఉన్న దుకాణాల నుంచి లీజులు వసూలు చేసే బాధ్యతలను ఒక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు దశాబ్ది కాలం క్రితం అప్పగించారు. అప్పటి నుంచి ఏళ్ల తరబడి అక్కడే తిష్టవేసుకొని కూర్చున్నాడు. వాస్తవానికి ఆయన జూనియర్ అసిస్టెంట్ అయినప్పటికీ.. లీజులను వసూలు చేసే బాధ్యతలు (తరువాయి 2వ పేజీలో)



## నకిలీ పోలీసుల
# అరెస్టు

- పెందుర్తి పోలీసుల వ్యూహానికి చిక్కిన నకిలీగాళ్ళు
- నిర్మానుష్య ప్రాంతాలలో జంటలే వీరి టార్గెట్
- బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు
- ఎట్టకేలకు పోలీసు కస్టడీలో నకిలీ పోలీసులు
- పెందుర్తి ఏసీపీ, సీఐ పనితీరుపై సీపీ హర్షం

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

నిర్మానుష్య ప్రాంతాలలో ప్రేమికులను అలాగే దంపతులను అదేవిధంగా ఒంటరిగా వెళుతున్న వారిని పోలీసుల మని చెప్పి బెదిరించి వారి నుంచి విలువైన వస్తువులను, నగదును దోచేస్తున్న నకిలీ పోలీసులను పెందుర్తి పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఇటీవల శొంట్యం ప్రాంతంలో ఒక జంటను బెదిరించి వారి వద్ద నుంచి బలవంతంగా 5000 రూపాయలను తీసుకున్న ఘటనపై సూర్య



దినపత్రికలో వార్త కథనం ప్రచురితమైంది. సూర్య కథనానికి స్పందించిన పోలీసులు నకిలీ పోలీసులపై నిఘా పెట్టారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పోలీసులుగా నటిస్తూ అమాయక ప్రేమజంటల నుండి డబ్బులు వసూలు చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఈనెల 12న రాత్రి 8 గంటల సమయంలో సరిపల్లి (తరువాయి 2వ పేజీలో)

# తల్లికి వందనం రాలేదా?

## ఎస్సీ ఎస్టీల సాల్కర్‌షిప్‌ల కోసం నేడు ప్రత్యేక శిబిరాలు



**విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్ :** విశాఖ జిల్లాలో గల 9, 10 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువు చున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థి, విద్యార్థిని లకు తెలియ జేయునది ఏమినగా, తల్లికి వందనము పథకములో స్కాలర్‌షిప్ మంజూరు అగుటకు గాను బ్యాంకు ఖాతా లేదా పోస్టల్ ఖాతాలకు ఎన్‌పీసీఐ అను సంధానము చేసుకోవలసియున్నది. 1 నుండి 8 వ తరగతి చదువుచున్న విద్యార్థి, విద్యార్థిని లకు తల్లి అకౌంట్ కు జమ చేస్తారు. ఏ కారణం చేతన్కైనా తల్లికి వందనం డబ్బులు పడకపోతే సమీపంలో ఉన్న మీ గ్రామ వార్డ్ సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్/వార్డ్ ఎడ్యుకేషనల్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీని, బ్యాంకు వారిని లేదా పోస్ట్ ఆఫీస్ వారిని సంప్రదించి ఎన్‌సీపీఐ అనుసంధానము చేసుకోవలసిందిగా సూచించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు వారి ఆదేశములు మేరకు మీ గ్రామా మరియు వార్డ్ సచివాలయము నందు పోస్టల్ డిపార్టుమెంటు వారి ద్వారా జూన్ 14న స్పెషల్ క్యాంప్స్ నిర్వహించబడునని తెలియజేశారు. మీ దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ వారిని కూడా సంప్రదించగలరని విశాఖ సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కే. రామారావు ఓ ప్రకటనలో కోరారు.

# నకిలీ పోలీసుల అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

చెక్ పోస్ట్ వద్ద ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ జరపగా, వారు గత కొన్ని రోజులుగా తాము పోలీసులమని చెప్పి ప్రేమజంటలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు బయటపడింది. విజయనగరం జిల్లా ఎస్ కోట, మామిడిపల్లి ప్రాంతానికి చెందిన ఈతలపాక శివప్రసాద్ (45),విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీ ప్రాంతానికి చెందిన కదరపు గోపి(38) లను పోలీసులు అరెస్టు చేశారు.వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి ఏబి పృథ్వి తేజ పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పెందుర్తి కె.వి సతీష్ కుమార్ , ఎస్సై సిహెచ్.స్వామినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వేగవంతమైన దర్యాప్తు ఫలితంగా నకిలీ పోలీసులను అరెస్టు చేయడం జరిగింది.

**ఈనెల 3 నుంచి ఆరో తారీకు వరకు**

నిందితులు ప్రేమజంటల వద్దనుండి రూ.2,000ల నుంచి రూ.20,000ల వరకు డబ్బులు వసూలు చేసి, గూగుల్ పే ద్వారా తమ ఖాతాల్లో జమ చేసుకున్నారు. బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు నిందితుల వాంగ్మూలాలు రికార్డు చేసి, కోర్టులో హాజరు పరచడం జరిగింది.నిందితులు పోలీసు యూనిఫాం ధరించి, టీవీఎస్ స్కూటీ పై తిరుగుతూ, అడవివరం-సొట్యం రోడ్డులో ప్రయాణిస్తున్న ప్రేమజంటలను "మీపై కేసులు పెడతాం" అంటూ బెదిరించి డబ్బులు గూగుల్ పే ,ఫోన్ పే ద్వారా తమ ఖాతాల్లో వేయించేవారు. అరెస్ట్ సమయంలో పోలీసు యూనిఫాం, రూ.2,000ల నగదు,పోకో,వివో మొబైల్ ఫోన్లు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఈతలపాక శివప్రసాద్ పై సుమారు 15 కేసులు ఉన్నాయి. ఇతడు గతంలో ఏపీ ఎస్పీ 5వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేశాడు, కానీ అనుచిత ప్రవర్తన వల్ల 2019లో తొలగించబడ్డాడు. అతనిపై పలు పోలీస్ స్టేషన్లలో ఇదే తరహాలో చేసిన కేసులు సుమారు 9 నమోదయ్యాయి. ఇక మరో నిందితుడు గోపి ఇతడు ఇప్పటివరకు నేర చరిత్ర లేని వ్యక్తి అయినప్పటికీ, ప్రస్తుతం శివప్రసాద్‌తో కలిసి నేరానికి పాల్పడినట్లు నిరూపితమైంది.

ఈ తరహాలో తమను పోలీసులమని మోసం చేసి డబ్బులు వసూలు చేసిన ఎవరైనా బాధితులు ఉంటే, వారు భయపడకుండా ముందుకు వచ్చి పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.నకిలీ పోలీసుల కేసు ను ఛేదించిన ఏసీపీ,సీఐ సతీష్ ను సీపీ అభినందించారు.

# యోగా దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

**విశాఖపట్నం, జూన్ 13, మేజర్ న్యూస్:** జూన్ 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు విశాఖపట్నం జాతీయ ఆతిథ్య నగరంగా ఎంపిక కావడంతో, నగరంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీనియర్ అధికారులతో కలిసి సమగ్ర క్షేత్ర పరిశీలన, సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య డా. రాజేష్ కోటెచా, ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు నేతృత్వంలో అధికారులు రుషికొండ బీచ్, ఆర్కే బీచ్, ఆంధ్ర యూనివర్సిటీ, గీతం విశ్వవిద్యాలయం వంటి ప్రధాన వేదికలను సందర్శించారు. ఆయుష్ జాయింట్ సెక్రటరీ మోనాలిసా దాష్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఆరోగ్య, పట్టణ ప్రణాళిక, వీఎంఆర్‌డీఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో యోగా ప్రదర్శనలతోపాటు సాంస్కృతిక, విద్యా, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో అంతర్‌శాఖల సమన్వయం, భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతుల సిద్ధత, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "చివరి మైలు వ్యక్తికి యోగాను తీసుకెళ్లాలి" అనే పిలుపు మేరకు దేశవ్యాప్తంగా యోగా ఉద్యమం ఊపందుకుంటోంది. ఇందుకు అనుగుణంగా "యోగాంధ్ర" అనే వినూత్న రాష్ట్ర ప్రణాళికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందికి పైగా పౌరులకు యోగా సాధనను చేరవేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

**యోగాంధ్ర కార్యక్రమ ముఖ్యాంశాలు:** లక్ష ప్రదేశాల్లో యోగా శిబిరాలు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, 20 లక్షల యోగా అభ్యాసకుల శిక్షణ, విశాఖపట్నంలో ఐదు లక్షల మందితో వేడుకలు.



ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించింది. భారతీయ సంప్రదాయంలో పాతుకుపోయిన యోగాను గ్లోబల్ వెల్‌నెస్ ఉద్యమంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అని పేర్కొంది. "యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్" నినాదంతో భారతదేశం సమగ్ర ఆరోగ్య దిశగా ముందుకెళు తున్న సందర్భంలో, విశాఖపట్నం ప్రపంచవ్యాప్తంగా ఈ ఉద్యమానికి వేదికగా మారడానికి సిద్ధమవుతోంది. జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో రాష్ట్ర నోడల్ అధికారి ఎం.టి. కృష్ణబాబు ఏయూ కన్వెన్షన్ హాలు సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. సమన్వయం వహించి యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమీక్షకు ముందు జిల్లాలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సందర్శన చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

## రెవెన్యూ కింగ్

అప్పగిస్తూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. దీర్ఘకాలంగా ఒకే చోట విధులు నిర్వర్తిస్తుండడంతో అక్కడ అతడు ఆడిందే ఆటగా మారిపోయింది. కైలాసగిరి ఎంట్రన్స్ టికెట్ల నుంచి కొండపైన దుకాణాల లీజుల వరకు చేతి వాటం చూపిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొద్ది కాలం క్రితం వరకు కైలాసగిరి ఎంట్రన్స్ టికెట్లను మాన్యువల్‌గానే ఇచ్చేవారు. ఇందులో సగం టికెట్లను చూపించి.. సగం డబ్బులు తన ఖాతాలో వేసుకున్నారన్న గుసగుసలు ఉన్నాయి. ప్రస్తుతం కంప్యూటరైజ్ టికెట్లు ఇస్తుండడంతో కొంత మేరకు టికెట్ల ఆదాయానికి గండి పడింది. ఇదిలా ఉంటే కొండ మీద ఉన్న షాపులకు ప్రతి ఏటా లీజులు పెంచాల్సి ఉంటుంది. కానీ అలా పెంచకుండా చూస్తానంటూ దుకాణాల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**చైర్‌పర్సన్ అక్షింతలు..**

చైర్‌పర్సన్ బంధువు అని చెప్పుకుంటూ సంస్థలో దందా తెరలేపినట్లు సిబ్బంది చెవులు కొరుక్కుంటున్నారు. ఒకవైపు షాపుల నుంచి వసూళ్లతో పాటు సిబ్బందిపై పెత్తనం చెలాయిస్తున్నాడని వారు వాపోతున్నారు. ఈ విషయం లె లుసుకున్న చైర్‌పర్సన్ వారం రోజుల క్రితం సదరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను తన ఛాంబర్‌కు పిలిపించి గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. ఇంకోసారి తన పేరును వాడుకుని పెత్తనం చేస్తే సహించేది లేదని గట్టిగా అక్షింతలు వేసినట్లు సమాచారం.

**వేలంలోను చక్రం**

ఖాళీ దుకాణాలకు వీఎంఆర్‌డీఏ నిర్వహించే వేలం ప్రక్రియలో కూడా ఈ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చక్రం తిప్పుతున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఇందుకు లాసెన్స్ బేలో జరిగిన ఒక షాపు వేలమే నిదర్శనమని సిబ్బంది బహిరంగంగానే చెబుతున్నారు. లాసెన్స్ బే కాలనీలో వీఎంఆర్‌డీఏకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ ఉంది. ఇందులో 20 ఏళ్ల క్రితం పిండి మిల్లు కోసం ఒక వ్యక్తి 8వ నెంబర్ షాపును లీజుకు తీసుకున్నాడు. ఇప్పటి వరకు రూ.10 వేలు అద్దె చెల్లిస్తూ వచ్చాడు. అప్పట్లో 20 ఏళ్ల లీజుకు దుకాణాలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ కాలం తీరిపోవడంతో షాపు ఖాళీ చేయాలని, తిరిగి వేలం నిర్వహిస్తామని సదరు వ్యాపారికి అధికారులు చెప్పారు. అయితే ఆ వేలంలో తాను కూడా పాల్గొంటానని, అప్పటి వరకు మిల్లు తియ్యకుండా అవకాశం ఇవ్వాలని, వేలంలో షాపు రాని పక్షంలో దాన్ని ఖాళీ చేస్తానని మిల్లు వ్యాపారి అధికారులను కోరాడు. అయితే ఆ షాపునకు తాళం వేసి వేలం నిర్వహించారు. ఇందులో మిల్లు వ్యాపారే ఆ షాపును రూ.45 వేలకు దక్కించుకున్నాడు. ఇదే సమయంలో ఆర్ఐ సీన్‌లోకి వచ్చాడు. తనకు రూ.2 లక్షలు ఇస్తే పాత ధరకే షాపును ఇప్పిస్తానని బేరం కుదుర్చుకున్నాడు. రూ.45 వేల అద్దెకు తనకు గిట్టుబాటు కాదని, షాపును రద్దు చేయాలని వ్యాపారితో లెటర్ పెట్టించాడు. తిరిగి అదే షాపును వేలం వేయించి పాత లీజు ధర కంటే రూ.వెయ్యి అధికంగా వేసి రూ.11 వేలకే షాపును ఇప్పించాడు. దీంతో సంస్థకు రూ.34 వేలు నష్టం వాటిల్లింది. ఇలా అనేక దుకాణదారుల నుంచి డబ్బు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ సదరు ఆర్ఐ కైలాసగిరితో పాటు వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ థియేటర్ లీజు వసూలు బాధ్యతలను సైతం అప్పగించారు. ఇక్కడ కూడా ఆర్ఐ తన దందాకు తెరతీసినట్లు తెలుస్తోంది. ఇందులో ఫంక్షన్లు, ఇతర కార్యక్రమాలకు భోజనాల క్యాటరింగ్ తాను చెప్పిన వారి నుంచే తీసుకునేలా చూసుకుంటున్నాడు. దీంతో క్యాటరింగ్ నిర్వాహకుల నుంచి రూ.10 నుంచి రూ.25 వేలు కమిషన్ తీసుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సదరు ఆర్ఐ వరుస ఆరోపణలు వెల్లువెత్తుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

# కోర్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి భబిత



**చీపురుపల్లి జూన్ 13 మేజర్ న్యూస్:** నిర్మాణ దశలో ఉన్న చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు స్థలాన్ని జిల్లా జడ్జి భబిత శుక్రవారం పరిశీలించారు. అంతకుముందు చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని ఆమె సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఆలయ అధికారులు జిల్లా జడ్జి భబిత కు ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదమంత్రాలతో అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం చీపురుపల్లి పట్టణంలో గల సబ్ జైల్ ను సందర్శించారు. సబ్ జైలు నందు ఖైదీలతో కాసేపు సమస్యలపై మాట్లాడారు. సబ్ జైల్లో ఉన్న సౌకర్యాలు వసతులు, సిబ్బంది నిర్వహణ తదితర అంశాల పట్ల జైలు అధికారులను ఆమె ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం కోర్టు నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని అప్పగించారా లేదా అని తహసీల్దార్ ధర్మరాజును అడిగారు. కోర్టు నిర్మాణమునకు కావలసిన నిధులు, ఆఫీసర్ బంగ్లా నిర్మాణమునకు అవసరమైన నిధులు, టెండర్ పనులు ఇతర అంశాల పట్ల ఆర్ అండ్ బి అధికారులను ఆమె ప్రశ్నించారు . ఆఫీసర్ బంగ్లా నిర్మాణంతో పాటు నిర్మాణమునకు రూ.కోటి 70 లక్షలతో కొత్తగా టెండర్ పిలవనున్నామని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. టెండర్లు త్వరిత గతిన పిలిచి నిర్మాణ పనుల వేగవంతం అయ్యేలా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఆమెతో పాటు డి ఎల్ ఎస్ సి కార్యదర్శి కృష్ణ ప్రసాద్, చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి పి బుజ్జి, న్యాయవాదులు ఆర్ నాగభూషణరావు, ఏజిపి మండల సూర్యనారాయణ, కేవీ మెహర్ ప్రసాద్, కె జగదీష్, డి రఘుపతి నాయుడు , టీవీవి శ్రీదేవి, పప్పల తవిటి నాయుడు, ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




## రామాపురంలో పాఠశాల విద్యార్థుల ఫీట్లు..

### ఇది పాఠశాల? రోగాల కొలువా?

### వసతులు అధ్వానంగా ఉన్న విద్యాలయం

### విమర్శల్లో పాఠశాల విద్యా వ్యవస్థ

### ఇలా అయితే ఎవరు వస్తారు స్కూల్ కి!




**అనకాపల్లి, జూన్ 13, మేజర్‌న్యూస్:** అవును ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతిరోజూ స్కూల్ కు రావడం కోసం, తిరిగి ఇళ్లకు వెళ్లడం కోసం ఫీట్లు చేస్తున్నారు. ఆ ఫీట్లు ఎలా ఉన్నాయంటే విద్యాబోధనలో ఇది ఒకటి కావచ్చు అనుకుంటే మీరు పప్పులో కలిసినట్లే. ఎందుకంటే ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు ఎటుపోవాలో తెలియక లోతట్టు ప్రాంతంగా ఉన్న స్కూల్ గేటు ముందుకు వచ్చి చేరింది. ప్రధాన ద్వారం వద్ద బురదమయంగా మారడంతో నిత్యం దోమలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. స్కూల్ కు చదువు కోవడం కోసం వచ్చేమా లేక రోగాల బారిన పడ్డడుకా అని విద్యార్థులు మథన పడుతున్నారు. విద్యార్థులు సరే మరి ఉపాధ్యాయులు ఎలా రావాలి స్కూల్ కి అని అంటే జవాబు లేదు. ఇప్పుడే ఇంత అధ్వానంగా ఉంటే వచ్చేది వర్షాకాలం పరిస్థితులు ఇంకేంత దిగజారి పోతాయోనని, ఇలా ఉంటే ఎవరూ వస్తారు ప్రభుత్వ పాఠశాలలకు అని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అట్టహాసంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్స్ పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 13, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధి కోసం చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్స్ పంపిణీ స్థానిక సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ జరిగింది. స్థానిక ప్రధానోపాధ్యాయిని ఆర్ సుజాత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో విద్యను నేర్చుకోవాలన్నారు. సుమారు 100 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, బెల్టు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్పర్సన్ ఆదిరెడ్డి వరలక్ష్మి, గ్రామ పెద్దలు ఆదిరెడ్డి అక్కుతాత, ఆదిరెడ్డి రాంపుర్ని, ఉయ్యాల చింతగడ్డ నీటి సంఘం సభ్యులు బండారు శ్రీరామ్ మూర్తి, వార్డ్ మెంబర్ రొంగలి అర్జునరావు, ఉపాధ్యాయులు సుందరి, కొట్టాన రాంబాబు మాస్టారు, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్ఐ పి ప్రసాద్ రావు



**మునగపాక, జూన్ 13, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ఆదేశాల మేరకు అత్యవసర సైబర్ భద్రత కొరకు సైబర్ నేరగాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై పి ప్రసాద్ రావు మండల ప్రజలను కోరారు. ఎస్ఎంఎస్, వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలకు నకిలీ ఏపీకే ఫైలు ఎస్బిఐ రివార్డ్ యాప్, ఇన్కమ్ టాక్స్ రిఫండ్ యాప్, ఎలక్ట్రిసిటీ బిల్ ఓవర్ యాప్ వంటివి పంపబడుతున్నాయి. ఇవి అధికారిక యాప్లు కావని చెప్పారు. ఇవి ప్రజల బ్యాంక్ అకౌంట్ల వివరాలు, ఓటీపీలు, కాంటాక్ట్స్, ఫోన్ డాటాలు దొంగలించి బ్యాంకు ఖాతాల నుండి ఖాతాల నుండి నగదు కాల్ చేస్తున్నారని తెలియజేశారు. లింకులు ద్వారా వచ్చిన ఏపీకే ఫైలను డౌన్లోడ్ చేసుకోవద్దని సూచించారు. మీ ఫోన్ లకు వచ్చిన యాప్లపై అనుమానం వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలకు ఎస్సై పి ప్రసాద్ రావు విజ్ఞప్తి చేశారు.

## పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల

## పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు



**పరవాడ, జూన్ 13, మేజర్‌న్యూస్:** పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా పరవాడలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్ , కూటమి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనువాసు కాసులు ఆధ్వర్యంలో స్థానిక మరిడమామ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఎమ్మెల్యే రమేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నిన్న జరిగిన విమాన ప్రమాదంలో భారీ సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంతో ఎమ్మెల్యే పంచకర్ల పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్నారు. అయినప్పటికీ కూటమి నాయకులు కార్యకర్తలు సంబరాలకు దూరంగా ఉన్నా సరే సేవా కార్యక్రమాలకు ముందుండి నడిపించారు. కొన్ని రోజుల క్రిందట అకారణంగా హత్యకు గురైన ముత్యాలమ్మ పాలెం జనసేన కార్యకర్త కుటుంబానికి రూ 6లక్షల 75 వేల రూపాయలు వారి ఇద్దరు ఆడపిల్లల సంరక్షణకై ధన సహాయం చేసారు. ఈ ఆరు లక్షల లో రెండు లక్షల రూపాయలను ఎమ్మెల్యే పంచకర్ల ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పరవాడ బాలుర పాఠశాల విద్యార్థుల అవసరాలు నిమిత్తం ఐదు ఫ్యాన్లు , బాలికల హాస్టల్ అవసరాల కొరకు ఐదు ఫ్యాన్లు వార్డెన్లకు అందజేశారు. అనంతరం విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేస్తూ కొద్ది నిమిషాలు మౌనం పాటించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల సోదరుడు పంచకర్ల ప్రసాద్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనసేన ,బిజెపి, టిడిపి నాయకులు పైల జగన్నాథరావు, మాస వరపు అప్పలనాయుడు, సిరిపురపు అప్పలనాయుడు, బుగిడి రామ గోవిందరావు, కన్నూరు వెంకటరమణ, చింతకాయల సుజాత ముత్యాలు, వర్రీ పరదేశి నాయుడు, మేడిశెట్టి బాలాజీ నాయుడు, వియ్యపు చిన్న,వెన్నెల నరసింహారావు, మోటూరు సన్యాసినాయుడు, పంచకర్ల మణికంఠ, బలిరెడ్డి అప్పారావు, కరణం నర్సింగరావు, మడక రమణ, అట్టా సన్యాసి అప్పారావు, బొడ్డుపల్లి అప్పారావు, వివిధ గ్రామాలకు చెందిన కూటమి కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోన తాతారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాడుగుల జన సైనికులు



**వి మాడుగుల, జూన్ 13, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లా డిసిసిబి చైర్మన్ కోన తాతారావు కు మాడుగుల జనసేన పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు శివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు పిల్లా నాయుడు వార్డ్ మెంబర్ గుమ్మాల నానాజీ బుదిరెడ్ల కన్నా తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సీఐ అల్లు స్వామి నాయుడు



**కశింకోట, జూన్ 13, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ఆదేశాల మేరకు అత్యవసర సైబర్ భద్రత కొరకు సైబర్ నేరగాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు మండల ప్రజలను కోరారు. ఎస్ఎంఎస్, వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలకు నకిలీ ఏపీకే ఫైలు ఎస్బిఐ రివార్డ్ యాప్, ఇన్కమ్ టాక్స్ రిఫండ్ యాప్, ఎలక్ట్రిసిటీ బిల్ ఓవర్ యాప్ వంటివి పంపబడుతున్నాయి. ఇవి అధికారిక యాప్లు కావని చెప్పారు. ఇవి ప్రజల బ్యాంక్ అకౌంట్ల వివరాలు, ఓటీపీలు, కాంటాక్ట్స్, ఫోన్ డాటాలు దొంగలించి బ్యాంకు ఖాతాల నుండి ఖాతాల నుండి నగదు కాల్ చేస్తున్నారని తెలియజేశారు. లింకులు ద్వారా వచ్చిన ఏపీకే ఫైలను డౌన్లోడ్ చేసుకోవద్దని సూచించారు. మీ ఫోన్ లకు వచ్చిన యాప్లపై అనుమానం వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలకు సిఐ స్వామి నాయుడు విజ్ఞప్తి చేశారు.

## ఎస్ ఎస్ ఫార్మా ప్రమాదంపై

## సమగ్ర విచారణ చేయాలి




**పరవాడ, జూన్ 13, మేజర్‌న్యూస్:** ఫార్మసిటీలో ఎస్ ఎస్ ఫార్మా లో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఫార్మాసిటీలో నిరసన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మాసిటీలో వరస ప్రమాదాలకు నిలయంగా మారుతుందని భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగు తున్నాయని గని శెట్టి అన్నారు. కనీసం ఆక్సిజన్ కూడా అందుబాటులో యాజమాన్యాలు ఉంచడం లేదని ఎస్ ఎస్ ఫార్మాలో జరిగిన ప్రమాదం వెంటనే వైద్య సహాయం అంది ఉంటే కార్మికులు బతికి ఉండేవారని గని శెట్టి అన్నారు. యాజమాన్యం కనీసం ఇండికేటర్ కూడా సాల్వెంట్ దగ్గర ఏర్పాటు చేయలేదని అన్నారు. జరిగిన ప్రమాదం పై సమగ్ర విచారణ తో పాటు యాజమాన్యం మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గని శెట్టిడిమాండ్ చేశారు. ప్రమాదాలకు గల కారణాలను యాజమాన్యాలు గోప్యంగా ఉంచుతున్నాయని మండిపడ్డారు. అన్ని ఫార్మా పరిశ్రమలను హెల్త్ కేర్ సెంటర్ లో ఆక్సిజన్ ఉండేలా చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. అన్ని ఫార్మా పరిశ్రమ లో భద్రత ఆడిట్ నిర్వహించాలని కోరారు. అధికారి యంత్రాంగం వైఫల్యం వలన ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని విలువైన మానవ ప్రాణాలు గాల్లో కలిసిపోతు న్నాయని అన్నారు. ఈ నిరసన ర్యాలీలో సిఐటియు నాయకులు గుమ్మాల. సింహాచలం, ప్రసాద్, లోవరాజు, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం



**బాడంగి, జూన్ 13, మేజర్ న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భోగి గౌరీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరిగింది ఎంతో ముఖ్యమైన ఈ సమావేశానికి ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఎంపీటీసీలు సర్పంచులు అందరూ హాజరు అవ్వవలసి ఉన్నప్పటికీ కూడా ఏ కారణం చేతనో అంతంతమాత్రంగానే ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు దీంతో అధికారులను ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు పై అడగవలసిన ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తూ తూ మంత్రంగా నే సమావేశం ముగిసింది మండలానికి 25 ఫాం పౌండ్స్ మంజూరు అయ్యాయని వాటిని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో సాయిరాం అన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ కిట్ లు బుక్స్ బ్యాగు తదితర వస్తువులు మండలములోని అన్ని పాఠశాలకు సప్లై చేయడం జరిగిందని ఎం ఈ ఓ రాజేశ్వరి తెలిపారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని అటువంటివి ఎక్కడైనా జరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలని ముందుగా గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ కి కృషి చేస్తున్నామని తప్పదు అన్నప్పుడు సర్జరీ చేయడం జరుగుతుందని వాడాడ పీహెచ్సీ డాక్టర్ ఆదిత్య అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు జడ్పిటిసి రామారావు ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీలత వైస్ ఎంపీపీలు బి.రమేష్, సింగిరెడ్డి భాస్కరరావు పాల్గొన్నారు.

## బాడంగి ఐసీడీఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వరహాలమ్మ బాధ్యతల స్వీకరణ



**బాడంగి, జూన్ 13, మేజర్ న్యూస్:** బాడంగి ఐసీడీఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా వరహాలమ్మ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టీ ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి బదిలీపై వచ్చారు గతంలో ఇక్కడ పనిచేసిన కె. రాజ్యలక్ష్మి, బదిలీపై బలిజిపేట వెళ్లారు ఈ సందర్భంగా వరహాలమ్మ ను బాడంగి మండలం సెక్టార్ సూపర్వైజర్లు ఎస్ కే గౌరమ్మ, ఏ శ్రీదేవి, వై వి నాగమణి, తెర్లాం, రామభద్రపురం మండలాలు సెక్టార్ సూపర్వైజర్లుమరియు ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ రవణమ్మ కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తూఆహ్వానం పలికారు ఈ సందర్భంగా సిడి పిఓ మాట్లాడుతూ ఎవరైనా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని విధి నిర్వహణలో ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే తనకు తెలియపరచాలని నేను అన్నివేళలా అందుబాటులో ఉంటానని చిన్నారులకు గర్భిణీలు బాలింతలకు నాణ్యతలో రాజీ పడకుండా మోనో ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆటపాటలతో కూడిన మంచి విద్యను అందించాలని అందరం కలిసి సమన్వయంతో పనిచేస్తే సాధ్యం కానిది అంటూ ఏదీ ఉండదని ఆమె అన్నారు.

## తల్లికి వందనంలో కోతలు వద్దు: ఏపిఎస్ జేఏసీ



**బొబ్బిలి, జూన్ 13: మేజర్ న్యూస్:** తల్లికి వందనం పథకంలో కోతలు విధించికుండా పూర్తి వేయాలని విద్యార్థి జేఏసీ తెలిపారు. ఈ మేరకు స్థానిక పోల్ బాగ్ జంక్షన్లో వద్ద శుక్రవారం నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ గత రెండు విద్యాసంవత్సరాల నుండి తల్లులు ఖాతాలో డబ్బులు లేవు కూటమి ప్రభుత్వం త్వరపడి తల్లికి వందనం నం డబ్బులు విడుదల చేయడం హర్షించదగ్గ విషయం. కాకపోతే గత రెండు విద్యా సంవత్సరంలో ఏ సంవత్సరం డబ్బులు ఖాతాల్లో పడుతున్నాయి. ఒకవేళ ఈ సంవత్సరంలో పడితే పాత బకాయిలు మర్చిపోవడమేనా అలాగే 15000 రూపాయలు తల్లులు ఖాతాలో వేస్తాం అన్నారు. కానీ ఇప్పుడు 13 వేల రూపాయలు మాత్రమే ఖాతాల్లో పడతాయనేది నిజమా లేదా వదంతుల అలాగే తల్లికి వందనం తో పాటు ఏవైతే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల గురించి ఏవైతే దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు చార్జీలకు ఆర్థిక సాయం చేస్తానన్నారు. వాడి తాలూకా వివరాలను కూడా విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ పట్నాయక్ బొబ్బిలి డివిజన్ సెక్రెటరీ రాజ్ కమల్ మహేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## నెల్లిమర్ల తహశీల్దార్ శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ



**నెల్లిమర్ల, జూన్ 13, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల తహశీల్దార్ కె శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయనగరం కలెక్టరేట్ లో ఎఓఎల్ ఆర్ సూపరిండెంట్ గా విధులు నిర్వహించి బదిలీపై వచ్చారు. ఇక్కడ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన సంతకవిటి మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం మండల అధ్యక్షులు మహంతి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తహశీల్దార్ శ్రీకాంత్ కి దుశ్శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. అనంతరం సిబ్బందితో తహశీల్దార్ సమావేశం నిర్వహించారు. ప్రజలు నుంచి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.

## వర్షాకాలంలో వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ లోకప్రియ



**మెంటాడ, జూన్ 13, మేజర్ న్యూస్:** ప్రస్తుతం వాతావరణ మార్పులు ప్రతికూల పరిస్థితులు వలన దోమలు విస్తారమై ప్రజల్లో దోమ కాటు వలన అనేక భయంకరమైన రోగాలు వచ్చే అవకాశం ఉందని వర్షాకాల ప్రారంభ దశలో దోమల వలన వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జె. లోకప్రియ అన్నారు. మెంటాడ పీహెచ్ పరిధిలో గిరిజన మైదాన గ్రామాల్లో క్షేత్రస్థాయి సిబ్బందితో అవగాహన కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సీజనల్ డెంగ్యూ మలేరియా తో పాటు అనేక భయంకరమైన రోగాలు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం చే పంపిణీ చేయబడిన దోమతెరలు ఉపయోగించుకోవాలని దోమల నుండి రక్షించుకునే వివిధ మార్గాలను అనుసరించాలని సూచనలు చేశారు. డాక్టర్ జి కల్పన మాట్లాడుతూ ప్రతివారం ఫ్రైడే డ్రై డేగా పాటించినప్పుడు కొంత మేరకు దోమలను నిర్మూలించగలమని వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇంటి పరిసరాల పరిశుభ్రత కూడా పాటించవలసిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఆశ వర్కర్లు స్థానిక మహిళ ఆరోగ్య కార్యకర్తలు అవగాహన కలిపే విధంగా చర్యలు చేపట్టమని చెప్పారు. ఇంటి ముందు మురికి నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రస్తుతం ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కనిపిస్తున్నారని ఆమె తెలిపారు. వర్షాకాలం కారణంగా డెంగ్యూ మలేరియా దోమలు ఉత్పత్తి కాకుండా పరిసరాలు పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. నీళ్లు మరిగించి చల్లార్చిన నీళ్లు తాగాలని వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిహెచ్ఓ సత్యనారాయణ హెచ్ వి జ్యోతి యు డి సి స్వామి ల్యాబ్ టెక్నీషియన్ మన్మధరావు ఏఎన్ఎంలు ఎంఎల్ హెచ్ వీలు ఆశా వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్‌గా రమణ బాధ్యతల స్వీకరణ



**పూసపాటిరేగ, జూన్ 13, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ నూతన తాసిల్దార్ గా ఎన్వి రమణ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తాసిల్దార్ గోవింద విజయనగరం కలెక్టరేట్లో ఉన్న సి సెక్షన్కు బదిలీ కావడంతో సాలూరు తాసిల్దార్ గా పని చేసిన రమణ బదిలీ అయ్యి పూసపాటిరేగ తాసిల్దార్ గా విధుల్లో చేరారు. బాధ్యతలను స్వీకరించిన తాసిల్దార్ రమణకు ఉపతాహసిల్దారు రమేష్, సిబ్బంది పుష్పగుచ్చాలను అందించారు. అనంతరం సిబ్బందితోపాటు వీఆర్వోలను పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రమణ మాట్లాడుతూ వీఆర్వోలు సొంత నిర్ణయాలు తీసుకోకుండా తన దృష్టికి తీసుకు రావాలన్నారు. అంతా కలిసి పనిచేసి ప్రజలకు పారదర్శకంగా సేవలను అందిస్తామన్న ఆశాభావాన్ని తాసిల్దార్ వ్యక్తం చేశారు.

## గురు పౌర్ణమి ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేయాలని వినతి



**పూసపాటిరేగ, జూన్ 13, మేజర్ న్యూస్:** మండలంలోని కందివలస సమీపంలో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శిరిడి సాయిబాబా గురు పౌర్ణమి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేలా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని కేందవలస సాయి ఆశ్రమం సాయి గురువు బొడ్డు విజయరామయ్య సిఐ రామకృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ఏడాది గురుపౌర్ణమి పర్వదినాన 25 వేల పంది రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారని, ఈ సంఖ్య ఈ ఏడాది మరో 10 వేల మంది అదనంగా వస్తారు అని అంచనా వేసినట్లు సాయి గురువు విజయరామయ్య సిఐ రామకృష్ణకు వివరించారు. జూలై 10న గురు పౌర్ణమి పర్వదినాన సామూహిక సాయి వ్రతాలతో పాటు సాయిబాబా దివ్య దర్శనాలు, అన్న ప్రసాద వితరణ తో పాటు సాయి స్థూపం లో 5 కోట్ల సాయి నామ పుస్తకాలను నిక్షిప్తం చేసే భారీ కార్యక్రమం ఉన్నందున బందోబస్తును పెంచాలని ఈ సందర్భంగా సిఐ రామకృష్ణకు విజయరామయ్య తెలిపారు. దీనితో సీఐ రామకృష్ణ స్పందిస్తూ ఆలయ పరిసరాలను పరిశీలించి రూట్ మ్యాప్ ఆధారంగా భక్తులు వచ్చే మార్గాలతో పాటు కార్ల పార్కింగ్ లు, ద్విచక్ర వాహనాలు, దర్శనాల క్యూ లైన్ లు వంటి వాటి ఆధారంగా బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దుర్గాప్రసాద్ కూడా పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులపై కేసు కొట్టివేత



**బొబ్బిలి,జూన్ 13: మేజర్ న్యూస్:** మున్సిపల్ పారిశుధ్య కార్మికులపై 2018లో పెట్టిన కేసును బొబ్బిలి కోర్టు కొట్టివేసినట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, న్యాయవాది చందాన సూర్యనారాయణ చెప్పారు. 279 జీవోకు వ్యతిరేకంగా మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టడంతో ప్రైవేట్ పారిశుధ్య కార్మికులను మున్సిపల్ అధికారులు పెట్టారు. ప్రైవేట్ పారిశుధ్య కార్మికులను మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు అడ్డుకోవడంతో అప్పటిలో మున్సిపల్ ఆస్తులను ధ్వంసం చేసినట్లు 20మంది కార్మికులపై పోలీసులు కేసు నమోదు చేయడంతో ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో శుక్రవారం బొబ్బిలి కోర్టు కేసును కొట్టివేసింది. దీంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కార్మికులు పక్షాన సీనియర్ న్యాయవాది చందాన సూర్యనారాయణ కేసును వాదించారు.

## విద్వాన్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**బొబ్బిలి జూన్ 13: మేజర్ న్యూస్:** ఎంపికైన అభ్యర్థులకు ప్రిన్సిపల్ రెడ్డి మోహన్రావు నియామక పత్రాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ ఎం ఎస్ఎన్ ఫార్మా కంపెనీ విద్వాన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు 72 మంది నిరుద్యోగులు హాజరు కాగా, 35 మంది ఉద్యోగ అవకాశాలు పొందారు. ఈ జాబ్ మేళాకు మంచి స్పందన రావడం పట్ల సిబ్బంది మరియు ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని చిత్తశుద్ధితో ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎన్ హెచ్ ఆర్ లు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




## కూటమి పాలనలో ప్రజలందరికీ పూర్తిస్థాయిలో సంక్షేమం

### సీఎం చంద్రబాబు ని విమర్శించే అర్హత వైసిపికి లేదు

### ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలన నుంచి ప్రజలకు విముక్తి

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, జూన్ 13, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ పరిపాలనలో ప్రజలందరికీ పూర్తిస్థాయిలో సంక్షేమం, అభివృద్ధి అందుతున్నాయని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి ఏడాది పూర్తి కావడంతో ఎన్నికల్లో ప్రజలకి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ప్రజల వద్దకు అందించి ఏడాది పాలన పూర్తి చేసుకున్నామని తెలిపారు. ప్రజలకు సంక్షేమ అందించడంలో సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. మంచి పరిపాలన సాగిస్తున్న కూటమిపై వైకాపా అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి లేనిపోని ఆరోపణ చేస్తున్నారని, అదే ధోరణిలో వైసిపి నాయకులు విమర్శలు చేస్తున్నారని, ఇలాంటి విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. సీఎం చంద్రబాబు నాయుడు విమర్శించే నైతిక హక్కు వైసీపీకి లేదన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి విధ్వంసాన్ని సృష్టించారని, ఈ పరిపాలనకు రాష్ట్ర ప్రజల విముక్తి కలిగించారని చెప్పారు. గత వైకాపా 5 ఏళ్ల పాలనలో రాష్ట్రానికి ఎటువంటి పెట్టుబడులు తేలేదని తెలిపారు. ఒక ఏడాదిలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రగతిని సాధించిందని దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. గతంలో టిడిపి పరిపాలనలో 104 సంక్షేమ పథకాలు అమలు చేస్తే, వైకాపా అధికారంలోకి వచ్చి 34 పథకాలను అమలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో 4000 పెన్షన్ పెంపుదలతో పాటు, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నా క్యాంటీన్లు తెరిచి ప్రజలకు సంక్షేమాన్ని అందించామన్నారు. ప్రస్తుతం తల్లికి వందనం పథకం 67.52 లక్షల మందికి పదివేల కోట్ల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. గతంలో వైకాపా కేవలం 42 లక్షల మందికి అమ్మ ఒడిని అందించి నిలువునా మోసం చేశారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం, ఈ నెల ఆఖరి నుంచి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి లాగా కూటమి ప్రభుత్వానికి అబద్ధాలు చెప్పడం రాదని, సంక్షేమం అందించడమే లక్ష్యం అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. దీనివలన యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. విద్యాశాఖను ప్రోత్సహిస్తూ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ ని నిర్వహిస్తున్నారు. 170 జీవోను రద్దు చేసి ఎంతోమందికి భరోసా కల్పించారు అన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచి సంక్షేమాన్ని అందిస్తున్నామని, గత అరాచక ప్రభుత్వ నుంచి ప్రజలకు స్వేచ్ఛను అందిస్తున్నామన్నారు. ఇటీవల అమరావతి గురించి జగన్మోహన్ రెడ్డి మీడియా ఛానల్లో తప్పుగా మాట్లాడిన ఇంతవరకు జగన్ క్షమాపణ చెప్పలేదని, వైసీపీని లేకుండా ప్రజలు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అమరావతిపై కక్షతోనే జగన్ ఇలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. జగన్ ఇలాంటి కుట్రలు ఎన్ని చేసినా అమరావతి అభివృద్ధిని, ప్రజలకు అందించే సంక్షేమాన్ని అడ్డుకోలేరన్నారు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో చాలామంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారికి కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావు, మాజీ సర్పంచులు ఎండ అప్పలనాయుడు, కోరుకొండ రమణమూర్తి, కూన ఆంజనేయులు, కూన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తాం



**శ్రీకాకుళం, జూన్ 13, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు, నియోజకవర్గంలోని గార, రూరల్ మండలం, నగరం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని వినతులను అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపిస్తామని శంకర్ అన్నారు. కూటమి పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్, డ్రైన్లు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతులు అందుతున్నాయని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తున్నామని గత కొద్ది నెలల్లోనే ప్రజాప్రభుత్వంగా ప్రజలతో మన్ననలు అందుకున్నామని వివరించారు. ఇళ్లు కావాలని పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయని, రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం దిగ్భ్రాంతికరం

### మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ - మృతులకు మౌన నివాళి




**నరసన్నపేట, జూన్ 13, మేజర్‌న్యూస్:** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపంగా నరసన్నపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మౌన ప్రార్థన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ పాల్గొని, పార్టీ శ్రేణులతో కలిసి మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళీధర్ ,జడ్పిటిసి చింతు రామారావు, రాష్ట్ర పొందర కూరకుల కార్పొరేషన్ విభాగ అద్యక్షులు రాజపు అప్పన్న , జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు గుప్తా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణమూర్తి , జిల్లా కార్యదర్శి రావాడ రామారావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు సురంగి నర్సింగరావు, తంగుడు జోగారావు , మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ సర్పంచ్ బురల్లి శంకర్, మాజీ డైరెక్టర్ బబ్బోది ఈశ్వరరావు,సతివాడ రామినాయుడు , చింతు భీమారావు, సంతోష్ , గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు బాబులకు భయమేది?

### - పల్లెల్లో బెల్ట్ షాపుల జోరు - ఏరులై పారుతున్న మద్యం - అధిక ధరలకు మద్యం విక్రయాలు - మద్యం షాపు వారే బెల్ట్ షాపులకు సప్లై - పోలీస్ కొనుసన్నలలో గ్రామాల్లో మద్యం వేలం పాటలు - పట్టించుకోని ఎక్సైజ్, పోలీస్ అధికారులు



**సంతబొమ్మాళి, జూన్ 13, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో బెల్ట్ షాపులు నిషేధంలో భాగంగా ఎక్కడ బెల్టు షాపు ఉండకూడదని తక్షణమే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినప్పటికీ సంతబొమ్మాళి మండలంలో ఉన్న ఐదు లైసెన్స్ వైన్ షాపుల యజమానులు, అధికారులు ముఖ్యమంత్రి ఆదేశాలను రేఖాతర చేస్తున్నారు వివరాల్లోకి వెళితే మండుటెండలో మంచినీటి కష్టాలు ఉంటాయి కానీ గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం కు మాత్రం ఎలాంటి కొదవ లేదు. బెల్ట్ షాపుల బాబులకు భయం లేదు. గ్రామాలలో అన్ని బెల్ట్ షాపులలో జోరు ఎప్పటి లాగానే కొనసాగుతోంది. లైసెన్స్ వైన్ షాపుల వారు బెల్ట్ షాపులకు ఎంఆర్పి ధరల కంటే ఎక్కువ దవర్లకు అమ్ముతూ నేరుగా బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నట్లు బహిరంగ విమర్శలు ఉన్నాయి. బెల్టు షాపుల వారు ఎంఆర్పి ధరపై అదనంగా ఇచ్చి కొని వారు మందు బాబుల జోబులకు చిల్లులు పెడుతున్నారు. అలాగే కొన్ని గ్రామాలలో వేలంపాట వేసి ఊరికి కొంత సొమ్ము కట్టి, మందుబాబులకు అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. గంజాయి మత్తు పదార్థాలు దొంగతనాలు పై అధిక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ బెల్ట్ షాపులపై మౌనం వహించడంతో విమర్శలకు తవిస్తోంది. మద్యం సేవించి కొంతమంది మానవ మృగాలుగా మారి కుటుంబాలు చిన్నాభిన్న అవుతున్న ఎక్సైజ్, పోలీస్ అధికారులు మామూలు మత్తులో తమకు ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని బహిరంగ విమర్శలు ఉండనే ఉన్నాయి. రాత్రి 8 గంటల తర్వాత లైసెన్స్ షాపుల నుండి బెల్టు షాపులకు పోలీసు కనుసన్నలలోనే సరుకు సరఫరా చేస్తున్నట్లుగా పలువురు నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీస్ స్టేషన్ ఉన్న కేంద్రాలలోనే అధిక సంఖ్యలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది . భావనపాడు మర్రిపాడు సీతానగరం నౌపడ వడ్డితాండ్ర, సంతబొమ్మాళి, లక్కివలస బోరుభద్ర, మేఘవరం, తదితర గ్రామాలు, తీరం ప్రాంతాలలో కూలీనాలీ చేసి సంపాదించిన డబ్బులు బెల్ట్ షాపుల ద్వారా మద్యానికి తరలిస్తుండడంతో కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. ఏదేమైనా బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారులు పోలీసులు దృష్టి సారించకపోవడంతో బెల్ట్ రాకెట్టు మూడు గ్లాసులు 6 సీసాలుగా సాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వానికి ముఖ్య ఆదాయ వనరు మద్యం అయితే ఎక్సైజ్ వారికి మాత్రం అంతకంటే ఎక్కువ ఆదాయంగా మద్యం అమ్మకాలు అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతి బెల్ట్ షాపు వారు లైసెన్సు మద్యం దుకాణం ద్వారా పోలీసులకు ఎక్సైజ్ వారికి నెలసరి ముడుపులు చెల్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా సమాచారం ఇస్తే వారు బెల్ట్ షాపు దుకాణాల్లో హడావిడి చేసి మామూలు తంతు నడిపిస్తున్నారని విమర్శలు ఉండనే ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బారుషాపులలో వైన్ షాపులలో మాత్రమే మద్యం విక్రయాలు జరపాలి గాని సంతబొమ్మాళి మండలంలో ఎక్కడపడితే అక్కడ బహిరంగంగా బెల్ట్ షాపులు విక్రయాలు జరుపుతున్నారు. మద్యం బహిరంగంగా సేవించడానికి అనుమతులు లేనప్పటికీ ప్రతి ధాబాలలో, హొటల్లోనూ, పాన్ షాపులలో, బెల్ట్ షాపులలో బహిరంగంగానే మందుబాబులు మద్యం సేవిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చొరవ తీసుకొని గల్లి గల్లి లో ఉన్న బెల్టు షాపులను అదుపు చేయాలని, బెల్టు షాపులకు సహకరించిన వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయించాలని అలా చేస్తే పేద కుటుంబాలు బాగుపడతాయని ప్రజలు కోరుతున్నారు.

## ఎంవీడియం స్కూల్లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని 39 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ మహమ్మద్ సాదిక్ అన్నారు. వన్ టౌన్ ప్రభుత్వ ఎం వి డి ఎం హైస్కూల్లో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగు, యూనిఫామ్ శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి అవసరమైన బుక్స్ స్కూల్ బ్యాగ్, యూనిఫామ్, షూ ఇతర వస్తువులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చేస్తూ ప్రభుత్వ స్కూల్స్ లో అన్ని సౌకర్యాలు రూపకల్పన జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి మార్కులు సాధించాలని పిలుపునిచ్చారు. వారంలో ఒకరోజు విద్యార్థి నుంచి ఉపాధ్యాయుల వరకు అంతా ఇంగ్లీషు లో మాట్లాడేలా చూడాలని, తద్వారా విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల ఉన్న భయాందోళనలు పోతాయని ఈ సందర్భంగా స్కూల్ హెచ్‌ఎం నీరజకు సూచించారు. స్కూల్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సాదిక్ హామీ ఇచ్చారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ ఇదే స్కూల్లో పరీక్ష రాసి తాను ఉపాధ్యాయురాలిగా ఉద్యోగాన్ని సాధించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంవిడియం స్కూలుకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. మార్పు అనేది టీచర్లు చెబితే రావడం కాదని, ప్రతి ఒక్క విద్యార్థి తమకు తాముగా మంచి క్రమశిక్షణను అలవర్చుకొని విద్యను అభ్యసించాలన్నారు. కాగా ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు కార్పొరేటర్ డాక్టర్ మొహమ్మద్ సాదిక్ కు పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల పిడి మాస్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ఆరోగ్యం ఆనందం

### విమ్స్ లో ప్రపంచ రక్త దాన దినోత్సవం




**ఆరిలోవ, జూన్ 13, మేజర్‌న్యూస్:** ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయటం వలన ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నాం అనే మనసు సంతృప్తితో పాటు ఆరోగ్యవంతులుగా ఉండవచ్చు అని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు అన్నారు. ప్రపంచ రక్త దాన దినోత్సవ సందర్భంగా శుక్రవారం విమ్స్ ఆసుపత్రిలో పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ఆస్పత్రి సిబ్బంది నిర్వహించిన అవగాహన ర్యాలీ ను ఆయన ప్రారంభించారు. రెండు కిలోమీటర్ల మేర జరిగిన ఈ ర్యాలీలో ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సరైన సమయంలో రక్తం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ రక్తం కొరత లేకుండా ఉండాలంటే ప్రజలు ముఖ్యంగా యువత రక్త దానం చేయటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక్క యూనిట్ రక్తం ద్వారా ఆపదలో ఉన్న ముగ్గురిని రక్షించే అవకాశం ఉంటుందన్నారు. విమ్స్ ఆస్పత్రి నందు గత ఆరు నెలలుగా బ్లడ్ బ్యాంక్ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు ఎనిమిది రక్తదాన శిబిరాలను నిర్వహించగా 542 యూనిట్ల రక్తాన్ని సేకరించటం జరిగిందన్నారు. త్వరలో రక్తహీనతతో బాధపడుతున్న తలసేమియా రోగులు కోసం ప్రత్యేక వార్డును విమ్స్ ఆస్పత్రిలో ప్రారంభించునున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానంపై అవగాహనతో కూడిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విమ్స్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ కాలభైరవ స్వామి ఆలయానికి

## స్వేచ్ఛా ప్రవేశం కల్పించాలి

**- అడ్డుగా ఉన్న బారికేడ్లను తొలగించాలి**

**- సింహాచలం దారి ఆలయం వద్ద బీజేపీ నేతల డిమాండ్**



**విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్:** సింహాచలం పరిధిలోని శ్రీ కాలభైరవ స్వామి ఎరి ఆలయ స్వేచ్ఛా ప్రవేశానికి గాను అడ్డంకిగా వున్న అటవీ అనుమతుల ప్రక్రియను శ్రీఘ్రగతిన పూర్తి చేసి భక్తుల మనోభావాలకు విలువ ఇవ్వాలని బిజెపి పార్టీ విశాఖ జిల్లా ముఖ్య నేతలు డిమాండ్ చేసారు. గురువారం బిజెపి పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరశురామ రాజు, బిజెపి నాయకులు బొత్స సురేష్ కుమార్, పలువురు ముఖ్యనేతలు, కార్యకర్తలతో కూడిన నేతల బృందం కాలభైరవస్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింహాచలం నరసింహస్వామి వారి దేవస్థానానికి కాలభైరవ స్వామి క్షేత్ర పాలకునిగా ప్రాశస్త్యం వున్నదని అన్నారు. కాలభైరవి స్వామి వారిని దర్శించుకున్న తరువాత భక్తులు సింహాచలం స్వామి వారిని దర్శించుకోవడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం అన్నారు. ప్రస్తుతం కాలభైరవ స్వామి ఆలయం వున్న ప్రాంతం కంబాల కొండ అభయారణ్యం పరిధిలోకి రావడం వలన అటవీ శాఖ గేట్లు పెట్టి ఆలయంలోకి వాహనాలు రాకుండా అడ్డంకులు పెట్టినదని ఆన్నారు. ఇందువలన చాలా కాలంగా భక్తులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రత్యామ్నాయ వనీకరణ (కంపా) నిభందనల మేరకు సింహాచలం దేవస్థానం వారు శ్రీ వేరే చోట భూమి ఇవ్వడానికి ముందుకు వచ్చారని చెప్పారు. అయితే ఆలయ పరిధిలో స్వేచ్ఛా ప్రవేశానికి అటవీ అనుమతులు మంజూరు చేసే ఈ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని విచారం వ్యక్తం చేసారు. కొన్ని దుష్ట శక్తులు ఈ ప్రక్రియ ముందుకు సాగకుండా అడ్డంకులు సృష్టిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ విషయంలో సింహాచలం దేవస్థానం, అటవీ శాఖ, విశాఖ జిల్లా ఉన్నతాధికార్లు స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించి, భక్తుల మనోభావాలకు విలువ ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.

## విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ



**ఆరిలోవ, జూన్ 13, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు తోట గారువు హై స్కూల్ లో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలోవిద్యార్థిని విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పదో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓమ్మి సన్యాసిరావు విచ్చేసి కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 10 వార్డు టిడిపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, జనసేన అధ్యక్షులు రాజా రమేష్ బిజెపి అధ్యక్షులు రమణ, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, బూత్ ఇంచార్జ్ వేమల వెంకట్రావు , మస్కార్ రావు , సిహెచ్ అప్పలనాయుడు కూటమి నాయకులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## విధి నిర్వాహణలో అసత్వం వహిస్తే చర్యలు తప్పవు..

### నాల్గవ జోన్ జెడ్సీ ఎం.మలయ్యనాయుడు



**విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్:** విధినిర్వాహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జీవీఎంసీ నాల్గవ జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు సచివాలయ ఉద్యోగులను హెచ్చరించారు. శుక్రవారం ఆయన 35 వార్డులో పర్యటించారు. ప్రధానంగా హౌస్ టాక్స్‌లకు సంభందించి సక్రమంగా వేయడం లేదన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో , క్షత్రస్థాయిలో ఆయన పర్యటించి ఆయా ఆంశాలను పరిశీలించారు. పలుచోట్ల గృహాలకు దగ్గరుండి కొలతలు కొలిపించి చూసిన ఆయన, పలుచోట్ల టాక్స్‌ల విషయంలో ఉద్యోగులు నిర్లక్ష్యం వహించినట్టు గ్రహించారు. దీంతో ఆయన వారిపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటివి పున:రావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. అలాగే పలుచోట్ల చిన్న చిన్న కుండీలలో, రుబ్బురోల్లులో నీరు నిల్వ ఉండటాన్ని చూసిన జోనల్ కమిషనర్ ఆ నీటిని స్వయంగా ఆయనే పారవేశారు. నీరు నిల్వ ఉండటం కారణంగా దోమలు ప్రభలుతాయని, వాటివలన వచ్చే అనర్ధాలను, అక్కడ నివసిస్తున్న వారికి వివరించి, శుభ్రత పాటించాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ నిషేదాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అక్కడక్కడ పాలిథీన్ కవర్లు కనిపిస్తున్నాయని వాటిపై దృష్టి సారించాలని సిబ్బందికి ఆదేశించారు. వార్డులో నిభందనలకు విరుద్దంగా నిర్మించిన నూతన గృహాన్ని పరిశీలించిన ఆయన టాక్స్ వివరాలను అడిగారు. అలాగే ఆ ఇంటికి స్వయంగా ఫోటో తీసిన జెడ్సీ పట్టణ ప్రణాళిక విభాగం వారితో మాట్లాడతానని చెప్పారు. అనంతరం వార్డులోని ఫ్రూట్స్ మార్కెట్‌ను పరిశీలించిన ఆయన అక్కడ శుభ్రత పాటించాలని సూచించారు. ఆర్ఐ పీ.వి.కె.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులు సోకకుండా

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో బొండా జగన్నాథం



**గాజువాక, జూన్ 13, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87 వార్డు పరిధి బొట్టవానిపాలెం గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని, ఆ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా మన పరిసర ప్రాంతంలో నీటి నిలవలు ఉండకుండా చూడాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాలు వాడకుండా గుడ్డ,నార సంచులు వాడాలని ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసిన సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు,సెక్రటరీ బొట్టా ప్రకాష్, తిరుమల నగర్ అసోసియేషన్, శానిటరీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆర్పిలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవీఎంసీ డిడిఓగా ఫణిరామ్‌కు అదనపు బాధ్యతలు



**విశాఖపట్నం, జూన్ 13, మేజర్ న్యూస్:** జీవీఎంసీ డిడిఓ గా ఎం.వి.డి. ఫణి రామ్ శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో బాధ్యతలను స్వీకరించారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ ఈనెల 24వ తేదీ వరకు వ్యక్తిగత కారణాల వలన ఆర్జిత సెలవు లో ఉన్నందున ఆయన నిర్వహిస్తున్న డిడిఓ బాధ్యతలను జీవీఎంసీ లో డిపిఓగా విధులు నిర్వహిస్తున్న ఎం.వి.డి.ఫణి రామ్ ను జీవీఎంసీ డి.డి.ఓ. గా పూర్తి అదనపు బాధ్యతలతో (ఎఫ్.ఎ.సి) జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే జీవీఎంసీ అదనపు కమిషనర్ (ఫైనాన్స్) బాధ్యతలను జీవీఎంసీ అదనపు కమిషనర్ (జనరల్) డి.వి రమణమూర్తికి అప్పగించినట్లు ఉత్తర్వులలో కమిషనర్ పేర్కొన్నారు.

## మురికి వాడల ప్రజలపై పెట్టిన కేసులన్నీ కొట్టేసిన కోర్టు




**విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్ :** 2012 జనవరి 9న జీవీఎంసీ అధికారులు పోలీసు అధికారులు కలిసి విశాఖలోని మురికి వాడలలో నివసిస్తున్న 1200 మంది ప్రజలపై మూడు ఎఫ్ ఐ ఆర్ ల ద్వారా కేసులు నమోదు చేసి 94 మందిని అరెస్ట్ చేసి జైలుకి పంపారు. అప్పటినుంచి ఇప్పటిదాకా పదమూడున్నర సంవత్సరాల కాలం గడిచింది. వందలాది వాయిదాలకు ఈ కాలంలో బాధిత ప్రజలు హాజరవుతూ వచ్చారు. ముద్దాయిలలో 8 మంది ఈ కాలంలో మరణించారు. వృద్ధాప్య సమస్యల కారణంగా కొంతమంది, ఇతర సమస్యల కారణంగా మరి కొంతమంది అనారోగ్యం పాలయ్యారు. క్రైమ్ నెంబర్స్ 16/2017లో 147, 143, 323, 427, రెడ్ విత్ 34 ఐ పి సి మరియు 7 (1) ఆఫ్ క్రిమినల్ అమెండమెంట్ యాక్టు కింద, 17/2017లో 147,148, 341, 332, 353, 427, 323, 324, 333, 352, 325 రెడ్ విత్ ఐ పి సి మరియు 7 (1) ఆఫ్ క్రిమినల్ అమెండమెంట్ యాక్టు కింద, 18/2017లో మరికొన్ని సెక్షన్ల కింద మూడు కేసులు నమోదు చేశారు. ప్రాసిక్యూషన్ దాదాపు 35 మంది సాక్షులను కోర్టు ముందు ప్రవేశపెట్టింది. రైల్వే న్యూ కాలనీ శ్రీ కన్య థియేటర్ దగ్గర గల ఇందిరా గాంధీ కాలనీ, జ్ఞానాపురంలో గల బాబు కాలనీ, దయానందనగర్ చాకలిగడ్డ రాజీవ్ కాలనీ, సెబాస్టియన్ కాలనీ, కంచరపాలెం మెట్టు మీద గల పైడిమాంబ కాలనీ, మాధవధార ఏకలవ్య కాలనీ, సెంట్రల్ జైలు వద్ద గల రామకృష్ణాపురం కాలనీ, పెందుర్తి చినముషిడివాడ అంబేద్కర్ నగర్ కాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దగల పేకర్ లేఔట్ లోని వినాయక నగర్ కాలనీల ప్రజలను అప్పుడు అరెస్టు చేశారు.అనేక సెక్షన్ల కింద మూడు ఎఫ్ఐఆర్ ల ద్వారా 94 మంది మీద కేసులు నమోదు చేశారు. వాటిలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం లక్ష్మి మొదటి ముద్దాయిగా, మరియు అనేకమంది ఆ సంఘ కార్యకర్తలు, దళిత విముక్తి నాయకులు రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ రమణ, మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం నాయకులు కార్యకర్తలు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె నిర్మల, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షులు జీడి సారయ్య, ఎ ఆర్ టి డి కన్వీనర్ ప్రగడ వాసు ఈ కేసుల్లో ఉన్నారు. ఈ రోజు ఆ కేసుల పైన రెండవ జిల్లా మరియు సెషన్స్ కోర్టు మరియు ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు తీర్పు వెలువరిస్తూ కొట్టివేసింది. ఈ కేసులో బాధిత ప్రజల తరఫున న్యాయవాదులు పల్లేటి అప్పారావు గారు కెఎస్ చలం కే ఢల్లీ రావు, కే పద్మ, ఎన్ బి ఎస్ చలపతి, ఎంఎన్ రాజు, యు కనకరాజు వాదించారు. కోర్టు తీర్పు అనంతరం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రైటర్స్ అకాడమీ చైర్మన్ మరియు లీడర్ పత్రిక సంపాదకులు వివి రమణమూర్తి, ఐ ఏ పి ఎల్ నాయకులు న్యాయవాది కె ఎస్ చలం, పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు ఎం లక్ష్మి , ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, దళిత వ్యక్తి రాష్ట్ర కన్వీనర్ ఎస్ వెంకటరమణ, సిపిఎం నాయకులు మాజీ కార్పొరేటర్ బొట్ట ఈశ్వరమ్మ, తదితరులు మాట్లాడారు. మురికివాడ ప్రజలు సాగించిన పోరాటం న్యాయమైనదని ఈరోజు కోర్టు తీర్పు ద్వారా మరోసారి రుజువైందని వక్తలందరూ అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా జివిఎంసి అధికారులు రాజకీయ నాయకులు మురికివాడల ప్రజల హక్కులను గుర్తించాలని డిమాండ్ చేశారు మురికివాడలలో నివసిస్తున్న ప్రజలందరికీ పట్టా హక్కులు కల్పించి మౌలిక వసతులు కల్పించాలని వారి జీవించే హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు ఇందిరా గాంధీ కాలనీకి ఇప్పటికైనా సంపూర్ణమైన హక్కులు కల్పించాలని వారిని గౌరవప్రదంగా జీవించే విధంగా చేయాలని కోరారు.

# భార్యను హత్య చేసి.. భర్త ఆత్మహత్య



- రెడ్డి కంచరపాలెంలో విషాదం
- భార్యాభర్తల మృతి
- ఆస్తి వివాదాలే కారణమంటున్న కుటుంబ సభ్యులు
- క్షణికావేశమే ఇద్దరు మృతికి కారణమంటూన్న పోలీసులు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కంచరపాలెం పోలీసులు

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

సమాజంలో కుటుంబ వ్యవస్థలో విలువలు లేకుండా పోతున్నాయి. ఎవరికి వారే యమునా తీరుగా ఉంది నేటి పరిస్థితి. భార్య భర్తల మధ్య సంబంధ బాంధవ్యాలు అయితే మరీ దారుణంగా ఉన్నాయి.ఒకే ఇంట్లో ఇద్దరు కలిసి ఉంటున్న ఒకరికి ఒకరు పడని వైనం. ఆర్థిక విషయాలలో ఇద్దరి మధ్య పోర పొచ్చాలు.పరాయి వ్యక్తులతో అక్రమ సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు. ఈ అనుమానాలు పెను భూతములా మారి ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకోవడం, చివరికి భౌతిక దాడులకు పాల్పడటం, లేదంటే హత్యలకు తెగబడడం, ఆత్మహత్యలు చేసుకోవడం అనేవి జరుగుతున్నాయి. ఇటీవల ఈ తరహా కేసులు ఎక్కువయ్యాయి. తాజాగా విశాఖలోని రెడ్డి కంచరపాలెంలో ఇటువంటి ఘటనే చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య వచ్చిన అభిప్రాయ బేధాలు, అనుమానాలు,ఆస్తి విషయంలో వివాదాలు కారణంగా రెండు నిండి ప్రాణాలు బలి అయ్యాయి. భర్త భార్యను దారుణంగా హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకున్న ఘటన కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నందిగామ గోపీనాథ్ (42),ఇద్దరు భార్యాభర్తలు, తమ ఇద్దరు పిల్లలతో కలిసి విజయవాడలో నివాసం ఉండేవారు. కొన్నేళ్ల క్రితం ఈ కుటుంబం విశాఖపట్నం వచ్చింది. రెడ్డికంచరపాలెం, బోసవారి వీధి,డోర్ నెంబర్ 36- 82- 26, ఇంట్లో నివసిస్తూ ఉండేవాళ్ళు,భర్త పెయింటింగ్ పనులు చేసుకుంటూ ఉండేవాడు. భార్య విశాఖలోని ఒక బట్టల షాపులో సేల్స్ ఉమెన్ గా పనిచేస్తుంది. ఇద్దరు పిల్లలతో హ్యాపీగా సాగిపోతున్న వారి జీవితంలోకి అనుకోకుండా ఆస్తి తగాదాలు వచ్చాయి, అదే క్రమంలో తన భార్య తీరుపై అతని అనుమానం ఏర్పడింది.మరొక వ్యక్తితో సన్నిహితంగా ఉంటుందని అనుమానం అతనిలో ప్రబలింది.అప్పటినుంచి ఇద్దరు మధ్య తరచుగా తగాదాలు జరగడం సర్వసాధారణమైపోయిందని తెలుస్తోంది.ఈ క్రమంలోనే భర్తపై 498(ఏ) కింద కేసు పెట్టింది.ఈ కేసు నేపథ్యంలో ఇద్దరు తరచుగా పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ కి వెళ్ళవలసి వస్తూ ఉండేది. తనపై కేసు పెట్టి పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతున్న తన భార్యపై కోపాన్ని పెంచుకున్నాడు భర్త గోపీనాథ్. ఈ కేసు విషయమై కూడా ఇద్దరి మధ్య తరచుగా గొడవలు



జరుగుతూ ఉండేది. పోలీస్ స్టేషన్లో తనపై పెట్టిన కేసును వాపస్ తీసుకోమని చెబుతూ ఉండేవాడు. అందుకు ఆమె ఒప్పుకునేది కాదు.దీంతో తప్పనిసరి అతను ఆమెను బెదిరించే వాడు. మీ అంతు చూస్తాను అంటూ భయపెట్టేవాడు. అయినప్పటికీ ఆమె భయపడకుండా తాను పెట్టిన కేసును వాపసు తీసుకుని అవకాశం లేదంటూ కరాకండిగా చెప్పేసింది.దీనికి తోడు మరొకరితో ఈమె సన్నిహితంగా ఉంటుందని అనుమానం కూడా అతనికే ఎక్కువైంది.గురువారం రాత్రి సుమారు రెండున్నర గంటల సమయంలో మళ్లీ భార్య భర్తల మధ్య ఇదే విషయమై గొడవ జరిగింది. గొడవ పడొద్దు అంటూ తమ 18 ఏళ్ల కొడుకు, పదేళ్ల కూతురు వారికి సర్ది చెప్పారు.అయినప్పటికీ భర్త గోపినాథ్ పట్టించుకోలేదు. పిల్లలిద్దరిని బాత్రూంలో ఉంచి బయట గడియ పెట్టేసాడు.ఈలోపు భార్యాభర్తల మధ్య గొడవ మరింది పెద్దదయింది. గొడవ సందర్భంగా ఆవేశానికి లోనైనా భర్త గోపీనాథ్ ఇంట్లో ఉన్న దంబల్ తో ఆమె తలపై గట్టిగా కొట్టాడు. తలపై తీవ్రంగా దెబ్బ తగలడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె మృతి చెందని చూసి షాక్ కు గురైన భర్త గోపినాథ్, ఇక మరో ఆలోచన లేకుండా మధ్య గదిలో గడి పెట్టుకుని గోపీనాథ్ కూడా ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని చనిపోయాడు. స్థానికులు కుటుంబ సభ్యులు ఇచ్చిన ప్రియాదితో సంఘటన స్థలానికి చేరుకున్న కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.భార్యాభర్తల మృతితో వారి ఇద్దరు పిల్లలు అనాధలుగా మారిపోయారు.

### ప్రాణాలు తీస్తున్న క్షణికావేశం

క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు ఎంతోమంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. ఇందుకు ఉదాహరణ రెడ్డి కంచరపాలెంలోని భార్యాభర్తల మృతి. వేరొకరితో అక్రమ సంబంధం ఉందని భార్యాభర్తలకు అనుమానాల రావడం ఈ హత్యలకు కారణం కాగా మరికొన్ని ఆర్థిక సంబంధాల వలన అలాగే కుటుంబ తగాదాల వలన ఆవేశంలో నిర్ణయాలు తీసుకొని ఆత్మహత్యలకు పాల్పడటం లేదా హత్యలకు తెగబడటం జరుగుతుంది. ఇటీవల కాలంలో విశాఖలో ఇటువంటి కేసులే ఎక్కువగా ఉన్నాయి. ఏదైనా సమస్య వస్తే కుటుంబ సభ్యుల సమక్షంలోను లేదా పెద్దల సమక్షంలోనూ కూర్చొని తమ సమస్యలపై చర్చిస్తే ఏదో ఒక పరిష్కారం మార్గం అనేది కనిపిస్తుంది. కానీ నేడు ఎవరు కూడా అటువంటి ప్రయత్నం చేయడం.ఒకరిపై ఒకరికి కోపం వస్తే నేరుగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసేస్తున్నారు. కానీ ఆ తర్వాత జరిగే పరిణామాలే చాలా తీవ్రంగా ఉంటున్నాయి. ఆ పరిణామాలే మనుషుల మధ్య మనస్పర్థలను రేపుతున్నాయి.ఎంతకు తెగించడానికైనా వెనకడుగు వేయకుండా తమ జీవితాలను తామే నాశనం చేసుకునే విధంగా తయారవుతున్నాయి.

## మోడ్రనైజింగ్ డాక్టర్ అంబేద్కర్ ఐడియాలజీ పుస్తకావిష్కరణ

**విశాఖపట్నం జూన్ 13, మేజర్ న్యూస్:** మోడ్రనైజింగ్ డాక్టర్ అంబేద్కర్ ఐడియాలజీ పుస్తకాన్ని డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ మెంబర్ సెక్రటరీ శ్రీ ప్రభాత్ కుమార్ సింగ్ సమక్షంలో భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అమిత్ యాదవ్ విడుదల చేశారు. నేటితరం యువతను అంబేద్కర్ ఆలోచనలతో అనుసంధానం చేసే విధానాన్ని పుస్తకంలో వివరించారు. దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ల ప్రగతిని సమీక్షించడానికి ఈరోజు న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ సంబంధించిన 2024-25 సంవత్సరంలో నిర్వహించిన కార్యక్రమాలు అభివృద్ధితో పాటు, 2025- 26 సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికను ఏయూ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ సభ్యులకు వివరించారు. ఏయు లో ఏర్పాటైన అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైవిధ్యమైన కార్యక్రమాలు, ప్రజలకు, యువతకు చేరువ చేసే విధంగా నిర్వహించిన కార్యక్రమాలను ప్రత్యేకంగా వివరించారు. వైవిధ్యమైన పరిశోధనలతో పాటు, విభిన్న వర్గాలకు చేరువయ్యే విధంగా అంబేద్కర్ చైర్ చేపట్టిన కార్యక్రమాలను అమిత్ యాదవ్




ప్రశంసించారు. యువతలో అంబేద్కర్ ఆలోచనలను తీసుకువెళ్లి వారిని ప్రభావితం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు ఈ సందర్భంగా ఏయూ అంబేద్కర్ చైర్ చేస్తున్న కార్యక్రమాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. డిజిటల్ యుగంలో సాంకేతికతను ఉపయుక్తంగా నిలుపుకుంటూ అంబేద్కర్ చైర్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమీక్షకు ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున ఆర్&డి విభాగం డీన్ ఆచార్య వి.వల్లి కుమారి ప్రాతినిధ్యం వహించారు.

## నవధాన్యాలతో అధిక దిగుబడులు: భాను



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 13 (మేజర్ న్యూస్):** నవధాన్యాలతో రైతులు అధిక దిగుబతుని సాధించవచ్చని ఆర్ వై ఎస్ ఎస్ మార్కెటింగ్ ప్రతినిధి బి.భాను అన్నారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురం మండలం లోని దుడ్డుఖళ్ళు గ్రామం లో నిమ్మక గౌరీ శంకరరావు, కొండగొర్రి మోహన్ రావు నవధాన్యాల క్షేత్రాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు అనుకూలంగా పడుతున్నందున రైతులందరూ కూడా తమ యొక్క క్షేత్రాలలో పూర్తిస్థాయిలో నవధాన్యాలను 20 నుంచి 30 రకాల విత్తనాలు మిశ్రమాలను, ఒక ఎకరానికి పది నుంచి పదిహేను కేజీల చొప్పున వేసుకొని 45 రోజులు లోపు భూమిలో కలియ దున్నడం వలన ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల సూక్ష్మ, స్థూల పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని అన్నారు. దీనివలన రైతులకు ఏ విధమైన పెట్టుబడులు అవసరం లేకుండా నవధాన్యాలతో అధిక దిగుబడులు సాధించడానికి సాధ్య పడుతుందన్నారు. మెట్టు, పోడు ప్రాంతాలలో నవధాన్యాలు వేసుకొని పలు రకాల పంటలు వరుస క్రమంలో పంట ఉత్పాదకాలు పొందవచ్చని, మొక్కలలో జీవ వైవిధ్యం పెంపొందించడంతోపాటు పురుగులు- తెగుల్లను తట్టుకునే శక్తి కలిగి ఉంటాయని, రైతులు పండించే పంట ఉత్పత్తులు కుటుంబ అవసరాలకు వినియోగించుకొని మిగిలిన పరిమాణం మార్కెట్ చేయడానికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. అందుకు రైతులందరూ కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, కార్యకర్తలు కూడా రైతులకు అందుబాటులో ఉండి తగు చూచనలు సలహాలు అందించాలన్నారు. రైతుల యొక్క ఆర్థిక జీవన స్థితిగతులు మెరుగుపడే విధంగా ప్రతి కార్యకర్త ఆలోచించి ఆచరణలో చేసే విధంగా ప్రయత్నం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం వలన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పండ్ల తోటలలో అంతర పంటలుగా పసుపు, అల్లం మరియు పైనాపిల్ మొదలగు పంటలను వేసుకుని అదనపున ఆదాయం పొందాలన్నారు. ప్రతి రైతు సుస్థిర ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ జి. అన్నపూర్ణ, మండల్ ఇన్చార్జి ఎం.సీతారాం, రైతులు, నిమ్మక బుదారమ్మ,గౌరీ శంకర్రావు, బిడ్డకి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి సౌకర్యం కల్పించాలని వినతి



**గరుగుబిల్లి, జూన్ 13, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గిజబ గ్రామ సమీపంలోని ఆర్ అండ్ బి రహదారి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలమును పలువురు ఆక్రమించు కుని షెడ్డులు, పెంట కుప్పలుతో పాటు అడ్డంగా కంచెను వేయడంతో పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బం దులకు గురవుతు న్నామని గ్రామా నికి చెందిన మండల శివున్నాయు డు, జి రామక్రిష్ణ, జి శ్రీను,తదితర రైతులు తహసిల్దార్ పి బాలకు శుక్ర వారం వినతి పత్రమును అందజేశా రు.పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా ప్రభుత్వ స్థలంలోని షెడ్డులు, తొలగిం చాలని పలుమార్లు తెలియజేసినప్ప టికీ పట్టించుకోవడంలేదని పేర్కొన్నా రు.ప్రస్తుతం పంట పొలాల్లో పంటలు వేసేందుకు భూములు సిద్ధం చేస్తున్న తరుణంలో పొలా లకు వెళ్లేందుకు ప్రభుత్వ స్థలము ఆక్రమణకు గురి కావడంతో ఇబ్బం దులకు గురవుతు న్నామని తహసిల్దార్ పి బాలకు తెలియజేశారు.ఈమేరకు పంట పొలాలకు వెళ్లేందుకు వీలుగా ఉన్న షెడ్డులతోపాటు పెంటలను తొలగిం చేందుకు చర్యలు చేపట్టాలని తహసీ ల్దార్ ను కోరారు. ఈవిషయంపై మండల తహసిల్దార్ పి బాల మాట్లా డుతూ సమస్యను పరిష్కరించేం దుకు చర్యలు చేపట్టనున్నామని రైతులకు తెలియజేశారు.




## గుజరాత్ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం: ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం జూన్ 13, మేజర్ న్యూస్ :** గుజరాత్‌లో గురువారం మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదం ఘటన అత్యంత దురదృష్టకరమని పా ర్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆవేదన వెలి బుచ్చారు. అహ్మదాబాద్ నుండి బయలుదేరిన నిమిషాల్లోనే విమానం ప్రమాదానికి గురి కావడం అందులో 241 మంది ప్రయాణికులు మృత్యువాత పడటం విచారకరమని పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానం బీజే మెడికల్ కాలేజీ పై పడి మరో 20 మంది విద్యార్థులు దుర్మరణం చెందారని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని మృత్యువాత పడటం బాధాకరమని తెలిపారు. విమానయాన సంస్థ టాటా సన్స్ మృతులకు భారీ నష్టపరిహారం ప్రకటించిందని అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఆదుకుంటుందని వెల్లడించారు ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించిందని త్వరలోనే వివరాలు తెలుస్తాయని తెలిపారు. అత్యంత దురదృష్టకరమైన గుజరాత్ విమాన ప్రమాద ఘటన భారతీయులను కలచివేసిందని ప్రతి ఒక్కరూ బాధితులకు సానుభూతి తెలియజేస్తున్నారని తెలిపారు.

## మక్కువ డిప్యూటీ ఎంపీడీవోగా సూర్యనారాయణ



**మక్కువ, జూన్ 13, (మేజర్ న్యూస్) :** మక్కువ మండల ప్రజా పరిషత్ డిప్యూటీ ఎంపీడీవో గా ఎన్ సూర్యనారాయణ బాధ్యతలు చేపట్టారు. ఎక్కడ ఇంతవరకు పనిచేసిన డిప్యూటీ ఎంపీడీవో పి దేవకుమార్ బదలీపై బాడంగి మండల పరిషత్ కు వెళ్లారు. మక్కువ మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ఎన్ సూర్యనారాయణకు కార్యదర్శులతో పాటు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛల అందజేసి ఆహ్వానం పలికారు. అలాగే బదిలీపై వెళ్లిన పి దేవకుమార్కు మండల గ్రామ కార్యదర్శులు , కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించి వీడ్కోలు తెలికారు.

## గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు: ఎంపీడీవో



**గరుగుబిల్లి, జూన్ 13, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరచాల్సి ఉంద ని మండల పరిషత్ అభివృద్ధి అధి కారి జి పైడితల్లి అన్నారు.మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్ర మమును శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీల్లో ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో ఎటు వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండే లా ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శి పువ్వల శిరీషకు సూచించారు.అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామపంచాయతీలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా కాలువల్లో పూడికలు తొలగించడంతోపాటు మంచినీటి బోరుబావులు, రక్షిత మంచినీటి పథకాల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా అవసర మైన చర్యలు చేపట్టాల్సి ఉందని ఇప్పటికే గ్రామ పంచాయతీ కార్య దర్శులకు తెలియజేయడం జరిగిం దన్నారు.ఈపరిశీలనలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ బొంగు వరలక్ష్మి,తదితరులు పాల్గొ న్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఉచిత కుట్టు శిక్షణ



**గరుగుబిల్లి, జూన్ 13, మేజర్ న్యూస్:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం శ్రీటెక్నాలజీ సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమమును సద్వినియో గం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్ల డించారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వ హిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్ర మును శుక్రవారం ఎంపీడీవో పైడితల్లి పరిశీలించారు.ఈసందర్భంగా కుట్టు శిక్షణను నేర్చుకుంటున్న పలువురు మహిళలకు ప్రస్తుతం ఇస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం గురించి అడి గి తెలుసుకున్నారు.అనంతరం ఎంపీ డీవో పైడితల్లి కుట్టు శిక్షణ కార్య క్రమంకు సంబంధించి ప్రభుత్వ నిబం ధనల మేరకు 75 శాతం ఎఫ్ ఆర్ ఎస్ దాటి ఉంటేనే కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం టైలరింగ్ ను నేర్చుకుంటు న్న మహిళలు విధిగా 90 రోజులు పాటు శిక్షణ తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.శిక్షణ పూర్తయిన అనం తరం టైలరింగ్ ద్వారా జీవనం సాగి స్తూ మరి కొంత మందికి టైలరింగ్ ను నేర్పించాలని కోరారు.ఈపరిశీలన లో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది బెంకిలి శ్రీనివాసరావు,గుంట్రెడ్డి క్రిష్ణ ప్రసాద్, కుట్టు శిక్షణ కేంద్రం నిర్వా హకురాలు పెద్దింటి ప్రసన్నకుమారి, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ మహేష్

**గరుగుబిల్లి, జూన్ 13, మేజర్ న్యూస్:** విద్యార్థులు చక్కగా చదువు కుని పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని మండల పరిధిలోని రావు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) అన్నారు.మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం విద్యా ర్థులకు ఉచితంగా అందజేసిన పాఠ్య పుస్తకాలను శుక్రవారం సర్పంచ్ మహేష్ తో పాటు పాఠశాల ప్రధానో పాధ్యాయులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. పాఠశాలలు ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తదితర వాటిని అందజేసేలా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.విద్యార్థు లకు పాఠ్యపుస్తకాలతో



పాటు యూనిఫామ్ లు, బ్యాగులు, తది తర వాటిని అందజేయడం జరుగు తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియో గించుకోవడంతోపాటు విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మం చి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు జోసెఫ్, ఉపాధ్యా యులు జెంజేటి తిరుపతిరావు,తది తరులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## సీనియర్ జర్నలిస్ట్ కే.ఎస్.అర్ అక్రమ అరెస్టుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు

**కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిది అలజంగి జోగారావు**



**పార్వతీపురం జూన్ 13, మేజర్ న్యూస్ :**ఇటీవల సాక్షి సీనియర్ జర్నలిస్ట్ కోమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టుపై ఈరోజు సుప్రీంకోర్టు స్పందించిన తీరుపై పార్వతీపురం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు అలజంగి జోగారావు స్పందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, మరి ముఖ్యంగా ప్రజా స్వామాన్ని ఖూనీ చేస్తూ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న చంద్రబాబు నాయుడుకు ఈ తీర్పు చెంపపెట్టుగా తాము భావిస్తున్నామన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఎన్నో అక్రమ అరెస్టులు మరి ముఖ్యంగా వాక్ స్వతంత్రాన్ని కట్టడి చేయాలని ఈ కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి ఉండదు అన్నారు. సీనియర్ పాత్రికేయులు కోమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేయడం సమంజసం కాదని, 70 ఏళ్ల వయసు గల సీనియర్ పాత్రికేయుని అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం అని, లేని పోని ఎస్సీ ఎస్టీ అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని సాక్షాత్తు సుప్రీంకోర్టే చీవాట్లు పెట్టడం మనం ఈరోజు చూసాం. ఏదేమైనా ఈ కూటమి ప్రభుత్వం ఆలోచన ఏంటంటే ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి రెడ్ బుక్ రాజ్యాంగంతో పరిపాలన చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం నాయకులకు రాష్ట్ర ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి తప్పక చెపుతారన్నారు.

## సైబర్ నేరాలుకు పాల్పడొద్దు: ఎస్ఐ అమ్మన్నరావు



**సీతంపేట జూన్ 13 మేజర్ న్యూస్:** సైబర్ నేరాలుకు పాల్పడొద్దని స్థానిక ఎస్ ఐ అమ్మ న్నరావు యువతకు పిలుపు నిచ్చారు. శుక్రవారం కుడ్డపల్లి జంక్షన్ వద్ద యువతకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. రోడ్ భద్రతలు పాటించి ప్రమాదాలుకు తావు లేకుండా వాహనాలు నడపాలన్నారు. అలాగే మారక ద్రవ్యాలు కు బానిసలు కావాలి కావొద్దని ఎస్ ఐ అమ్మన్నరావుయువత కు చైతన్య పర్చారు.

## మండలంలో 9,442 మంది విద్యార్థులకు తల్లికి వందనం

**గుమ్మలక్ష్మీపురం, జూన్ 13 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలంలో వివిధ పాఠశాలల్లో చదువుతున్న నాలుగువేల తొమ్మిది వందల నలభై రెండు మంది విద్యార్థులకు తల్లికి వందనం లబ్ధి పొందనున్నారు. వీరు వివిధ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు. వీరికి ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున తల్లికి వందనం నిధులు వారి తల్లిదండ్రుల ఖాతాల్లో పడనున్నాయి. శుక్రవారం నుండి కొందరు లబ్ధిదారులకు వారి ఖాతాల్లో తల్లికి వందనం నిధులు పడుతున్నట్లు సంబంధిత ఉపాధ్యాయులు తెలిపారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా



**లక్కవరపుకోట, జూన్ 13 (మేజర్ న్యూస్):** ఎల్కోట మండల పరిధిలోని రెవెన్యూ సంస్థల పరిష్కారానికి శక్తివంతంగా శక్తివంతం లేకుండా కృషి చేస్తానని ఎల్ కోట మండలానికి బదిలీపై వచ్చిన తాసిల్దార్ కోరాడ శ్రీనివాస్ అన్నారు ఇక్కడ పని చేసిన ప్రసాదరావు బదిలీ కావడంతో ఆయన స్థానంలో బదిలీపై వచ్చిన శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆర్ ఐ సన్యాసిరావు సీనియర్ అసిస్టెంట్ మండల సర్వేయర్ ఇతర సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు ఇది నిర్వహణలో పారదర్శకంగా ఉంటూ ప్రజల భూ సమస్యలు పరిష్కారానికి కట్టుబడి ఉంటారని సిబ్బంది కూడా నిబద్ధతతో పనిచేసి ఎటువంటి సమస్య లేకుండా ఇన్ టైమ్ లో పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన సూచించారు.

## బదిలీపై వెళుతున్న రామ్మోహనరావు మాస్టారుకు ఘన సన్మానం



**గరుగుబిల్లి, జూన్ 13, మేజర్ న్యూస్:** ఉద్యోగులకు బదిలీలు తప్పవని అయితే వారు పని చేసిన సమయంలో చేసిన సేవలే మంచి గుర్తింపునిస్తాయని మండల పరిధి లోని చిలకాం గ్రామానికి చెందిన దాసరి శ్రీను, దాసరి గాంధీలు అన్నారు.మండల పరిధిలోని చిలకాము గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథ మికోన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులుగా పనిచేస్తూ కొమరాడ మండలంకు బదిలీపై వెళుతున్న కంచుమోజు రామ్మోహనరావు మాస్టారుతోపాటు, మర్రాపు మహేష్, గంట రాజశేఖర్ లను పాఠశాలలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కంచుమోజు రామ్మోహనరావు మాస్టారుకు గ్రామానికి చెందిన యేగిరెడ్డి కృష్ణ మాస్టారు, విశ్రాంత ఉపాధ్యాయులు చింతల లక్ష్మంనాయుడు ,దాసరి శ్రీను, దాసరి గాంధీ, దాసరి శంకర రావు, గుల్ల సూర్యనారాయణ, లక్ష్మీ తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన సమావేశంలో దాసరి శ్రీను, దాసరి గాంధీలు మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న కంచుమోజు రామ్మోహనరావు పాఠశాల అభివృ ద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నా రు.పాఠశాలలో ప్రధానోపాధ్యాయు లుగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న రామ్మోహనరావు మాస్టారు వెళు తుండడం బాధాకరమైనప్పటికీ ప్రభుత్వ నిబంధనల మేరకు తప్ప దని పేర్కొన్నారు.విద్యార్థులు చక్క గా చదువుకునేలా, అదే విధముగా ఎంతో క్రమశిక్షణతో ఉండేలా రామ్మో హనరావు మాస్టారు తనవంతు కృషి చేశారని కొనియాడారు.

## రాయగడ జమ్మూ క్లస్టర్ పూర్వ వెలుగు సిసి పై దర్యాప్తు చేయాలి




**గుమ్మలక్ష్మీపురం, జూన్ 13 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, రాయగడ జమ్మూ పంచాయతీ క్లస్టర్ వెలుగు పూర్వపు సిసి గరుగుబిల్లి శ్రీనివాసరావు పై సంబంధిత అధికారులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి విధుల నుండి తొలగించాలని ఏపీ గిరిజన సంఘం నాయకులు మండంగి రమణ, మండంగి శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. శుక్రవారం వీరు గుమ్మలక్ష్మీపురం ఏపీ గిరిజన సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గరుగుబిల్లి శ్రీనివాసరావు 2014 నుండి 2020 వరకు గుమ్మలక్ష్మీపురం మండలం రాయగడ జమ్మూ క్లస్టర్లో పనిచేసి 23 లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. గరుగుబిల్లి శ్రీనివాసరావు గతంలో రాయగడ జమ్మూ క్లస్టర్లో పనిచేసే సందర్భంలో 23 లక్షల రూపాయలు అవినీతికి పాల్పడితే మళ్లీ వెలుగు అధికారులు అదే క్లస్టర్లో ఆయనను నియమించడం అంటే పై అధికారులే అవినీతికి ప్రోత్సహిస్తున్నట్టుందని ఆరోపించారు. అలాగే రాయగడ జమ్ము క్లస్టర్ లో రాయగడ జమ్మూ, చాపరాయిబిన్నిడి, బాలేసు పంచాయతీలు మూడు బి ఓ ఏలు ఉన్నాయని, ఈ మూడు వివోఎ ల పరిధిలో సుమారు 14 సంఘాల నుండి ట్రైబల్ సప్లాన్ నిధులను ఉన్నతి పథకం క్రింద గిరిజనులకు అప్పులు ఇస్తామని చెప్పి వారితో సంతకాలు చేయించుకొని 23 లక్షల రూపాయలకు గరుగుబిల్లి శ్రీనివాసరావు అవినీతికి పాల్పడ్డాడని అన్నారు.ఈ అవినీతి పై పార్వతీ పురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఇద్దరు వెలుగు ఏపీఎంలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు రాయగడ జమ్ములో జరిగిన వెలుగు అవినీతిపై సమగ్ర దర్యాప్తు జరిపించి సీసీ గరుగుబిల్లి శ్రీనివాసరావు పై చట్టపరమైన చర్యలు తీసుకొని గిరిజనులకు డబ్బులు ఇప్పించాలని, అలాగే గరుగుబిల్లి శ్రీనివాసరావును విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు పువ్వల తిరుపతిరావు, బిడిక శంకర్రావు, మండంగి సన్యాసిరావు , మాండంగి సుబ్బారావు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యం

**పార్వతీపురం ఎమ్మెల్యే పని తీరుపై "బ్లాక్ పేపర్" విడుదల చేసిన సిపిఎం**




**పార్వతీపురం, జూన్ 13, మేజర్ న్యూస్ :** గడిచిన ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో పార్వతిపురం నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం పార్వతీపురం పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్వతీపురం ఎమ్మెల్యే పనితీరుపై బ్లాక్ పేపర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ పార్వతీపురం పట్టణ ప్రజలు దీర్ఘకాలంగా అనేక సమస్యలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రధానంగా పట్టణ ప్రజలు త్రాగునీటి సమస్య, నూతన బైపాస్ రోడ్డు నిర్మాణం, టిడ్కో ఇళ్ల పంపిణీ వంటి సమస్యల పరిష్కారానికి గత ఏడాది కాలంలో పార్వతీపురం ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం శూన్యమని విమర్శించారు. గత ఎన్నికల సందర్భంగా నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నేటి ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పాత బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా పట్టణ ప్రజలకు హామీ ఇచ్చి సంవత్సర కాలం గడిచినా వాటిని పూర్తిగా విస్మరిచ్చారని వాపోయారు. దీర్ఘకాలంగా మంచినీటి సమస్య, ట్రాఫిక్ సమస్య, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఈ పట్టణ ప్రజలను వేధిస్తున్నాయని, సుమారు 1600 మందికి గత తెలుగుదేశం ప్రభుత్వంలో కేటాయించిన టిడ్కో ఇండ్లను ప్రజలకు అందించేందుకు ఏలాంటి ప్రయత్నం చేయలేదని అన్నారు ఆర్భాటంగా రోడ్లు మరమ్మత్తులు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ పార్వతీపురం శివారు ప్రాంతాలైన నవిరి కాలనీ, వెంకంపేట పరిసర ప్రాంతాల్లో నేటికీ రోడ్ల మరమ్మతులు చేయించలేకపోయారని, సీతానగరం షూగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్న హామీ అమలు చేయలేకపోయారని అన్నారు. ఈ ఏడాది కాలంలో ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల పట్ల, ప్రశ్నించే వారి పట్ల కక్షసాధింపు ధోరణితో ఎమ్మెల్యే వ్యవహరించారని, చిరుద్యోగులను తొలగించడం సంక్షేమ పథకాలను ఆపించడం, ఇల్లు కూలగొట్టడం, స్థలాల ఆక్రమించడం వంటి కక్షపూరితమైన వైఖరి అవలంబించారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా అధికారపక్ష ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు పార్వతిపురం పట్టణం, మరియు నియోజకవర్గ పరిధిలో సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు కూడా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.ఇందిర, బి.వి.రమణ, గొర్లి.వెంకటరమణ, పి.రాజశేఖర్, ఆర్.శ్రీదేవి, పట్టణ నాయకులు ఎం.గౌరమ్మ, బి.సూరిబాబు, బి.లక్ష్మి, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి



**లక్కవరపుకోట, జూన్ 13, మేజర్ న్యూస్:** మండలంలోని లక్క వరపేట గ్రామానికి చెందిన పెదగాడి అప్పారావు (77) ఈనెల 9వ తేదీన సైకిల్పై వెళ్తున్న అప్పా రావును ప్రమాదవశాత్తు కారు ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలు పాలైన అప్పారావును ఎస్ కోట ప్రైవేట్ ఆసుపత్రికి అక్కడి నుంచి విజయనగరం తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎల్ కోట ఏస్ ఐ నవీన్ పడాలు తెలిపారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై ఇప్పటికే కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు మృతుడు చాలా పేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఇప్పటికీ తన కుటుంబాన్ని పోషించేందుకు కార్పెంటర్ వరకు చేస్తున్నాడు అకస్మాత్ గా ప్రమాదవశాత్తు ఈ వృద్ధుడు మృతి చెందడం తో భార్య వారి కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు పోస్ట్ మార్టమ్ నిర్వహించి బాడీ ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## గ్రీన్ అంబాసిడర్లు జీతాలను వెంటనే చెల్లించాలి



**బాడంగి, జూన్ 13, మేజర్ న్యూస్:** పెండింగ్ లో ఉన్న గ్రీన్ అంబాసిడర్ జీతాలను వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం సిఐటియు మండల అధ్యక్షులు ఏ సురేష్ ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు తో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది నెలల నుండి జీతాలు బకాయిలు ఉంచేసారని నిత్యం గ్రామాలను పరిశుభ్రం చేసి ప్రజలను ఆరోగ్యవంతంగాఉండేందుకు ఉదయాన్నే మా గ్రీన్ అంబాసిడర్లు అంతా గ్రామాలను పరిశుభ్రం చేస్తున్నామని మా జీతాలు బకాయిలు ఉంచి స్తే మా కుటుంబాలు గడవడం ఎట్లా అని వారు ఇన్చార్జి ఎంపీడీవో శ్రీలతను ప్రశ్నించి ఆమెకు వినతి పత్రం అందించారు త్వరలోనే మీ బకాయిలు చెల్లించేటట్లు కొత్తగా బాధ్యతలు స్వీకరించబోయే ఈ ఓ పి అండ్ ఆర్ డి ఓ మరియు ప్రజా ప్రతినిధులతో ను మాట్లాడడం జరుగుతుందని ఈ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఎంపీడీవో అన్నారు అప్పుడు వెంటనే టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ జనరల్ సెక్రెటరీ, గజరాయిని వలస ఎంపీటీసీ పాలవలస గౌరు మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు కూడా గ్రీన్ అంబాసిడర్ లు కు ఇచ్చిన హామీ మేరకు వారు ధర్నాను విరమించుకున్నారు.

## రాష్ట్ర వాలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శిగా కర్రి శ్రీను



**కొత్తవలస, జూన్ 13 మేజర్ న్యూస్:** మండలంలోని రాజపాత్రునిపాలెం గ్రామానికి చెందిన కొత్తవలస మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు (కర్రి శ్రీను) రాష్ట్ర వాలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిక చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా పెద్దలు బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కడుబండి శ్రీ నివాసరావుకు నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), శృంగవరపుకోట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చం అందజేసి దుస్సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీకి విధేయుడుగా ఉంటున్నానని జిల్లా పెద్దలు బొత్స సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నాయకత్వంలో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కొత్తవలస మాజీ ఎంపీపీ గొరపల్లి జయప్రకాష్ ( శివ), మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, పార్టీ నాయకులు పెదిరెడ్ల వెంకట సత్యనారాయణ, పిఎస్ ఎన్ పాత్రుడు, లెంక వెంకన్న పాత్రుడు, లెంక నర్సింగరావు, భాస్కర్ పాత్రుడు, శ్రీను, కర్రి దేవుడు బాబు తదితరులు పాల్గొన్నారు.మే ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కూడా దాదాపు ఔటే నని బోగట్టా! ఇదిలా ఉండగా విచారణ జరిగి ఆర్నెల్లు గా "డెసిషన్" పెండింగులో ఉన్న మూడో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కూడా అటూ, ఇటుగా ఉన్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. దీంతో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు లో అలజడి మొదలైనట్లు తెలుస్తోంది .

# మున్సిపల్ అధికారులు, సిబ్బంది పనితీరుపై చైర్మన్ అసంతృప్తి

- ప్రక్క ప్రక్కనే ఉన్న ఇళ్ళ పన్నుల పై వ్యత్యాసం ఎందుకు?
- డబుల్ ఎస్సెసెమెంట్లు ఎందుకు వచ్చాయో పరిశీలించాలి
- సమీక్ష సమావేశంలో పాల్గొన్న చైర్మన్ శరత్



**బొబ్బిలి, జూన్ 13: మేజర్ న్యూస్:** మున్సిపల్ అధికారులు, సిబ్బంది పనితీరు పై మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ బొబ్బిలి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ ఆర్.వి.యస్.కే.కే. రంగారావు(బేబి నాయన) ఆదేశముల ప్రకారం ఆయా సచివాలయాల వార్డు అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యు ఇనస్పెక్టర్, రెవెన్యు ఆఫీసర్, రెవెన్యు విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు, కుళాయి పన్నులు మరియు ఖాళీ స్థలముల యొక్క డిమాండ్, కలెక్షన్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ విభాగపు పనితీరుపై ప్రజల నుండి వస్తున్నా ఫిర్యాదుల దృష్ట్యా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జాబ్ చార్ట్ ప్రకారం సచివాలయాల వార్డు అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యు ఇనస్పెక్టర్, రెవెన్యు అధికారులు ప్రతిరోజూ ఉదయం 8.00 గంటలకు కార్యాలయమునకు మరియు సచివాలయాలకు వారి వారి విధులకు ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. అసలు డబుల్ అసెస్మెంట్లు ఎందుకు వచ్చాయో గల కారణాలను తెలియజేస్తూ వాటికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రక్క ప్రక్క ఇళ్ళ మధ్య ఉన్న టాక్స్ వ్యత్యాసాలను ఎందుకు వచ్చాయి? వాటిని గుర్తించి సదరు వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని ఆదేశించారు. గత ఆర్ధిక సంవత్సరమునకు ఇంకనూ వసూలు చేయవలసిన అన్ కలక్టబుల్ డిమాండు వసూళ్ళపై దృష్టి సారించి ఖచ్చితంగా శతశాతం వసూలు చేయాలని ఆదేశించారు. అడ్మిన్ సెక్రటరీలు మధ్యాహ్న సమయంలో సచివాలయాలకు తాళములు వేస్తున్నట్లుగా తన దృష్టికి వచ్చిందని ఈ పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. కార్యాలయ పనివేళలలో తప్పనిసరిగా ప్రజలకు సచివాలయం వద్ద అందుబాటులో ఉండవలసినదిగా ఆదేశించారు. జనవరి 2025 నుండి ఇప్పటివరకు ఎవరెవరి లాగిన్లలో ఎన్ని ఫైళ్లు వచ్చినది? అందులో ఎన్ని నిర్ణీత సమయంలో క్లియర్ చేసారో? నిర్ణీత సమయం దాటి ఎన్ని ఫైల్స్ చేశారో? పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అండర్ అసెస్మెంట్ లను గుర్తించి వాటికి కేపిటల్ వాల్యూ సిస్టం ప్రకారం పన్నులు మార్పుదల చేయాల్సిందిగా ఆదేశించారు. ఇప్పటి వరకు ట్యాక్స్ లేకుండా ఉన్న అన్ అసెస్మెంట్ లను గుర్తించి వెంటనే పన్నులు విధించి పురపాలక సంఘ ఆర్ధిక పురతోగతికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను అన్నింటినీ ఒక నెల రోజులలోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలను ఆఫీసు మరియు సచివాలయాల చుట్టూ తిప్పుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని రెవెన్యు విభాగంలో వస్తున్న ప్రతీ ఫైల్ సిటిజన్ చార్టర్ కాలపరిమితికి లోబడి వెనువెంటనే క్లియర్ చేయాల్సిందేనని అట్లు కానియెడల ఎవరి లాగిన్ లలో అయితే ఫైల్ ఎక్కువ కాలం ఉన్నదో గుర్తించి అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయని తీవ్రంగా హెచ్చరించారు. పట్టణ పరిధిలో ఎన్ని చెరువులు ఉన్నాయి? వాటిని ఎవరికీ లీజుకు ఇచ్చారు? వాటిని ఎవరు మెయింటెయిన్ చేస్తున్నారో పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇకనుండి బొబ్బిలి పట్టణ ప్రజలకు రెవెన్యు విభాగమునకు సంబంధించిన సేవలపై ఎటువంటి అలసత్వం వహించిన ఉపేక్షించేది లేదని ఆదేశించారు. ఇకనుండి బొబ్బిలి పట్టణ ప్రజలకు పారదర్శకమైన మరియు అవినీతిరహిత సేవలు అందించాలని తెలియజేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి అన్ని సచివాలయాల వార్డు అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యు ఇనస్పెక్టర్, రెవెన్యు ఆఫీసర్, రెవెన్యు విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## బోనీ పడింది. ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ఔట్.?

- రెండోది కూడా డౌటే ! రేపో ఎల్లుండో ఔట్.
- మూడో ఫీల్డ్ అసిస్టెంట్ అటూ, ఇటూ గా.!
- మేజర్ న్యూస్ చెప్పిందే అక్షర సత్యం



**మెరకముడిదాం జూన్ 13 మేజర్ న్యూస్:** అనుకున్నదే జరిగింది.మేజర్ న్యూస్ చెప్పిందే 'అక్షర సత్యం' గా మారింది. అతి కొద్ది రోజుల్లో ముగ్గురు క్షేత్ర సహాయకులు పై ఎంక్వయిరీ మొదలై ఉద్యోగ విధుల్లించి లేచిపోతారని మేజర్ న్యూస్ కు అందిన సమాచారం బట్టి ముందే ఊహించి " బాస్ ఈజ్ కమింగ్– క్షేత్ర సహాయకులు గుండెల్లో దడ" అంటూ మేజర్ న్యూస్ లో సమగ్ర వార్తా కథనం మే 19 న ప్రచురితం అయిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే అదే వార్తా ఈ రోజు నిజమైంది.గత ఏడాది కాలంగా కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు పై పలు అవినీతి ఆరోపణులు, పిర్యాదులు ఉన్నాయి. అయితే ఆ పిర్యాధులున్నా ఇంత వరకూ ఆ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగాలు చేస్తూనే ఉన్నారు.ఇంత వరకూ విచారణ జరిపే అధికారి లేకనో, లేదా! ఏ ఇతర కారణాలు వల్లనో !తెలియదు గానీ ఆరోపణలు,పిర్యాదులు ఉన్న క్షేత్ర సహాయకులు యధా విధిగా ఉద్యోగ విధులు నిర్వహించుకుంటూ వస్తున్నారు. ఉన్నట్టుండి ఒక్క సారిగా ఆరోపణలు ఎదుర్కొంటూ పెండింగులో ఉన్న ముగ్గురు క్షేత సహాయకులు పై ఎంక్వైరీ కి జిల్లా జల నీటి యాజమాన్య సంస్థ నుండి లైన్ క్లియరెన్స్ వచ్చిన నేపథ్యంలో మొదట గా కొండలావేరు ఫీల్డ్ అసిస్టెంట్ పై జిల్లా నుండి వచ్చిన ఎపిడి పద్మజ, నూతనంగా విధుల్లో చేరిన మండల ఉపాధి ఎపీఓ కామేశ్వర రావు, ఎంపిడిఓ ఏ పి.ఓ జి. భాస్కర రావు, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ ఎ. నరేంద్ర కుమార్ లు కొండలావేరు ఫీల్డ్ అసిస్టెంట్ పై గురువారం సమగ్ర విచారణ చేపట్టారు. ఒక పక్క ఫీల్డ్ అసిస్టెంట్ వాదనలను, అటు ఫిర్యాదు దారుల వాదనలును రికార్డు చేసుకొని నిర్ణయం వాయిదా వేసినట్లు సమాచారం. కాగా ప్రస్తుత విచారణ ఎదుర్కొంటున్న కొండలావేరు ఫీల్డ్ అసిస్టెంట్ సూర్య నారాయణ పై నాలుగు నెలలుగా సస్పెన్స్ న్ వేటు కొనసాగుతోంది. ఈ అన్ని పరిణామాలు చూస్తుంటే దాదాపు కొండలావేరు ఫీల్డ్ అసిస్టెంట్ "ఔటే నని తేలిపోయింది.. ఇక పిర్యాదు ఉన్న రెండో ఫీల్డ్ అసిస్టెంట్ పై రేపో,ఎల్లుండో విచారణకు నోటీసులు రెడీ అయినట్లు తెలియ వచ్చింది. విచారణ జరిగిన మరు క్షణమే ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కూడా దాదాపు ఔటే నని బోగట్టా! ఇదిలా ఉండగా విచారణ జరిగి ఆర్నెల్లు గా "డెసిషన్" పెండింగులో ఉన్న మూడో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కూడా అటూ, ఇటుగా ఉన్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. దీంతో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు లో అలజడి మొదలైనట్లు తెలుస్తోంది .

## ఎల్ కోట మండల కొత్త సిఎస్డిటిగా ఇందిరా



**లక్కవరపుకోట, జూన్ 13, మేజర్ న్యూస్:** ఎల్ కోట మండల సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ గా ఇందిరా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కి కలిసి రిపోర్ట్ చేశారు ఇదివరకు ఇక్కడ డిప్యూటీ తాహసిల్దారు రెవెన్యూగా పనిచేసే బదిలీపై వెళ్లిన ఈమె తిరిగి సిఎస్డిటిగా ఇదే మండలానికి వచ్చారు ప్రజా పంపిణీ వ్యవస్థలో మండలంలో ఎటువంటి సమస్య లేకుండా డీలర్లను సమన్వయ పరిచి సరుకులు పంపిణీలు ఎటువంటి ఆకులతో లేకుండా చూస్తానని ప్రజలకు అందుబాటులో వుంటాను అని ఆమె అన్నారు

# కళ్ళు కాయలు కాస్తున్నాయి

## ఉపాధి వేతనదారులకు తప్పని నిరీక్షణ వచ్చేశాయి - వచ్చేశాయి అన్నది ఉత్తమాటేనా???



**బొబ్బిలి, జూన్ 13, మేజర్ న్యూస్:** ఉపాధి హామీ బిల్లులు లేక అల్లాడిపోతున్న వేతనదారులు.విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, శివడవలస గ్రామం లో, ఎప్పుడూ లేని విధంగా వేతనాల చెల్లింపులేక ఉపాధి వేతలదారులు అల్లాడిపోతున్నా పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది ఏప్రిల్ 15 నుంచి వేతన బకాయిలు పేరుకుపోవడంతో వేతన దారులు అంతా కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూడవలసిన పరిస్థితి వచ్చింది. ప్రభుత్వ అధికారులు బిల్లులు వచ్చేసాయి, వచ్చేసాయి అనడమే తప్ప వేతనదారులు కష్టాలు తీరే రోజులు లేవు. ఏప్రిల్ 15 నుంచి ఇప్పటి వరకు 178.06 కోట్ల మేర బకాయిలు ఉండగా ఇదిగో అదుగో.. అంటూ ఆ మొత్తంలో ఓ ఐదు శాతం మేరా బిల్లులు జరిగినట్టు తెలుస్తుంది.ఈ నెలలు తరబడి వేతనాలు చెల్లించుకోవడం ఎంతవరకు కరెక్ట్ అని వేతన దారులు వాపోతున్న పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే గమనించి ఉపాధి హామీ వేతనదారులకు బిల్లులు చెల్లించాలని పలువురు కోరుతున్నారు.

## నాయుడువలస పాఠశాలలో

# యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



**రామభద్రపురం, జూన్ 13, మేజర్. న్యూస్:** సమాజంలో ప్రస్తుతం చిన్న పదవి వచ్చిందంటే ఎంతో అట్టహాసం, ఆర్భాటాలు, అధికార దర్పం ప్రస్తుతం చేస్తున్న నేపథ్యంలో ఒక పాఠశాల కవి ఎటీ చైర్మన్ భర్త స్వయంగా వీపునకు స్ప్రేయర్ కట్టుకొని గడ్డి మందుకొడుతున్న దృశ్యం కంటపడింది. దీని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల పరిధిలోని ఆరికతోట బీసీ కాలనీలో డిపెప్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఝాన్సీ భర్త కనకల సన్యాసినాయుడు స్కూల్ ఆవరణలో చెత్తను నివారించడంలో భాగంగా అతనే స్వయంగా గడ్డి మందు కొట్టడం పలువుర్ని మంత్ర ముగ్దుల్ని చేసింది. స్కూల్ చైర్మన్ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం అంటే ఇదేనని ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న సన్యాసినాయుడును గ్రామస్థులు అభినందించారు. నిత్యం పాఠశాల అభివృద్ధి కోసం కాంక్షిస్తూ మధ్యాహ్న భోజన పథకం వంటల విషయంలో కూడా ఈయన జాగ్రత్తలు తీసుకుంటారని, పాఠశాల చుట్టు ఉన్న చెత్తను తొలగించడంలో కూడా ఇతను ఎంతో శ్రద్ధ చూపుతారని ఉపాధ్యాయులు సైతం ఆయన పనితీరును మెచ్చుకున్నారు. అలాగే పాఠశాలకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సమస్య ఆయన దృష్టిసారిం చడం ముదావహం. ఇటువంటి కమిటీలకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## తల్లికి వందనం పథకంతో ప్రజల్లో ఆనందం: ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, జూన్ 13 మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం అమలు చేయడంతో సమాజంలో అన్ని వర్గాల ప్రజల్లోనూ ఆనందం వ్యక్తం అవుతుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఈ పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది చదువుకుంటున్న పిల్లలు ఉన్నా అందరికీ పథకాన్ని వర్తింపజేస్తూ ఒక్కొక్కరికి 15వేల రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేయడంతో తల్లులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అన్ని హామీలను అమలు చేస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వం పట్ల ప్రజల్లో ఆదరాభిమానాలు మరింత పెరిగాయని పేర్కొన్నారు త్వరలోనే రైతు భరోసా మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కానున్నాయని తెలిపారు. ప్రభుత్వం పట్ల ప్రతిపక్షం చేస్తున్న కుట్రలను ప్రజలు గుర్తిస్తున్నారని సరైన సమయంలో తగువిధంగా బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్పష్టం చేశారు

## విమాన దుర్ఘటనలో అసువులు బాసిన వారికి కొవ్వొత్తులతో ఘన నివాళులు




**బొబ్బిలి, జూన్ 13: మేజర్ న్యూస్:** అహ్మదాబాద్ విమాన దుర్ఘటనలో అసువులు బాసిన ప్రయాణికులకు, విమాన సిబ్బందికి, బీ జె వైద్య కళాశాల వైద్యులకు బొబ్బిలి రోటరీ క్లబ్,మరియు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ సిబ్బంది ,విద్యార్థులు కొవ్వుతులు వెలిగించి వారి మృతి పట్ల ఘన నివాళులర్పించారు. శుక్రవారం స్థానిక గవర్నమెంట్ పారిశ్రామిక శిక్షణ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మృతలకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ,మరణించిన వారి కుటుంబాలకు తీవ్ర సానుభూతిని తెలియ చేశారు. రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ ఈ దుర్ఘటన మాటలకు అందని మహా విషాదమని, మానవ హృదయాలను కలిచి వేసే దుర్ఘటనని అన్నారు.దేశ చరిత్రలో అతి దూరదృష్టకరమైన సంఘటన అని అన్నారు. విమాన దుర్ఘటన జరిగిన వెంటనే టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ తక్షణం స్పందించి నష్టనివారణ, ఉపశమన చర్యలు తీసుకోవడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీ హరి, కార్యదర్శి ఎలెక్ట్ శివ కాంత్, ఐ టి ఐ సిబ్బంది శిక్షణ అధికారులుసిహెచ్ రాజు, సి హెచ్ ప్రసాద్,కె త్రినాధ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. మహిళకు తీవ్ర గాయాలు



**చీపురుపల్లి జూన్ 13 మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా పడి ఎస్ సావిత్రి అనే మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీసుల ఇచ్చిన సమాచారం మేరకు విజయనగరానికి చెందిన సావిత్రి చీపురుపల్లిలోని తన బంధువుల ఇంటికి వచ్చి అనంతరం చీపురుపల్లి నుండి రాజాం ఆటోలో ప్రయాణిసస్తుండగా చీపురుపల్లి శివారులోని జీవిఆర్ కళాశాల సమీపంలో వెదుల్లవలస రోడ్డు జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనం బలంగా ఆటోను ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో సావిత్రితో పాటు మరో మహిళ తీవ్రంగా గాయపడటంతో ప్రథమ చికిత్స కోసం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం సావిత్రి ముఖ భాగం పై తీవ్రమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలించారు. ఎస్సై ఎల్ దామోదర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యోగాంధ్ర పోటీల్లో ఉత్తమమైన ప్రతిభ చూపాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్.భాస్కరరావు






**పార్వతీపురం, జూన్13, మేజర్ న్యూస్ :** యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా స్థాయి యోగా పోటీలను నిర్వహించడం జరుగుచున్నది. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలను శుక్రవారం పర్యవేక్షణ చేశారు.జిల్లాలో వివిధ మండల,పట్టణ స్థాయి యోగాంధ్ర పోటీల్లో గెలుపొందిన వారికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో యోగా పోటీలు నిర్వహించామన్నారు.యోగా చిత్రలేఖన, సాంగ్స్ ఎస్సే,గ్రూప్ యోగా ప్రదర్శనలను ఆయన పరిశీలించారు. యోగా గురు మోహన్ గంటాయత్ బృందంతో కూడిన ఐదుగురు సభ్యులు జిల్లా స్థాయి పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారని తెలిపారు వయస్సు ప్రాతిపదికన10సంది18సం,19సంది35సం. మరియు 35 సం. పై బడిన వారు ఇలా గ్రూపులు గా కేటాయించడం జరిగిందన్నారు. వీరిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులని అన్నారు.యోగాంధ్ర జిల్లా కన్వీనర్ డాక్టర్ టి. జగన్మోహనరావు కార్యక్రమాన్ని షెడ్యూలు ప్రకారం జరిగేలా సమన్వయం చేస్తూ కార్యాచరణ చేయడం జరుగుచున్నదని అన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందినవారు రాష్ట్ర స్థాయిలో ఉత్తమమైన ప్రతిభ కనబర్చి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బీఎస్కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు,హెూమియో వైద్యురాలు డా.సుశీల,జిల్లా కన్సల్టెంట్ డా రఘు,యోగా మాస్టర్స్ మోహన్ గంటాయత్, జనార్ధనరావు,డా హేమాక్షి,డా వర్మ,డా జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి సహకరించాలి: కిమిడి




**చీపురుపల్లి జూన్ 13 మేజర్ న్యూస్:** సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని విజయనగరం జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కిమిడి నాగార్జున కోరారు. డిసిసిబి చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా విజయవాడ లో శుక్రవారం ఆప్కాబ్ ప్రధాన కార్యాలయంలో ఎండి శ్రీనాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కోరినట్లు ఆయన ఒక ప్రకటలో తెలిపారు. విజయనగరం జిల్లా సహకార బ్యాంక్ అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. జిల్లాలో ప్రజలుకు ప్రధాన మంత్రి ముద్ర బిజిలి యోజన పథకం కోసం రూ.10కోట్లు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు రూ.2500 కోట్లు వ్యాపార లక్ష్యం పెట్టుకున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా నాగార్జునను శ్రీనాథ్ రెడ్డి సత్కరించారు.

## నరసన్నపేట మరువలేని వ్యక్తి టంకాల బాబ్జి : ధర్మాన కృష్ణ దాస్



**నరసన్నపేట, జూన్ 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మరువలేని వ్యక్తి టంకాల బాబ్జి అని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆయన జయంతి, వర్ధంతి (ఒకేరోజు ) సందర్భంగా శుక్రవారం నరసన్నపేట లో ఆయన విగ్రహానికి కృష్ణదాస్ పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలు గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి ఆరంగి మురలీధర్, నాయకులు చింతు రామారావు,కె. సి. హెచ్. బి. గుప్త. టి. జోగారావు, పొట్నూరు నీలం, ఉప్పు లింగరాజు, ఇట్రాజు సూరిబాబు,సదాశివుని క్రిష్ణ , ధర్మాన జగన్, బుద్దాల, రాజశేఖర్ కె. సిమ్మయ్య, పట్ట కరెన్న, డి. రమేష్, ఎస్. రామారావు,బి. ఎల్. శర్మ. బి. ఎల్. శర్మ. టంకాల గౌతమ్, ఎస్. వి. సి. టి. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు



**అరకులోయ, జూన్13, మేజర్‌న్యూస్:** మానవ హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ మిషన్ లీగల్ సెక్రటరీ జె.కె. రత్నరాజు తెలిపారు. అరకులోయ మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ మిషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఏపీ హ్యూమన్ రైట్స్ మిషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ బెల్లం.ప్రభాకరరావు ఆదేశాల మేరకు హ్యూమన్ రైట్స్ మిషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పాలు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ హ్యూమన్ రైట్స్ మిషన్ లీగల్ సెక్రటరీ జె.కె.రత్నరాజు మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలిగించే వారెంతటివారైనను చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాక తప్పదని హెచ్చరించారు. మానవ హక్కులకు భంగం కలిగినట్టు గుర్తించే వారు తమతో సంప్రదిస్తే అటువంటి వారిపై చర్యలకు న్యాయపరంగా పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.2012 వ సంవత్సరంలో రాష్ట్రంలో ఆవిర్భవించిన హ్యూమన్ రైట్స్ మిషన్ మానవ హక్కులకు సంబంధించిన పలు సమస్యలు పరిష్కరించిందని జె.కె. రత్నరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జోనల్ హ్యూమన్ రైట్స్ మిషన్ ప్రెసిడెంట్స్ ముత్యాలమ్మ,రమణమ్మ, హ్యూమన్ రైట్స్ మిషన్ కార్యనిర్వాహక సభ్యుడు పైడిరాజు,స్థానిక ఏరియా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి రాము,వైద్య సిబ్బంది స్వర్ణలత,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భారీగా నిధులు సేకరణ చేపట్టిన స్టేబుల్ మనీ

**విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్:**భారతదేశపుమొట్టమొదటి డిజిటల్ ఫిక్స్డ్ డిపాజిట్ పెట్టుబడి వేదిక, వెల్త్‌టెక్ వేదిక స్టేబుల్ మనీ, సిరీస్ బీ ఫండింగ్ దశలో రూ.173 కోట్లు సమీకరించింది. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు, ఆధార్ రూపకర్తనందన్ నీలెకని నేతృత్వంలోని ఫండమెంటం పార్ట్‌నర్‌షిప్ నాయకత్వంలో ఇది జరిగింది. ఈ సంస్థదార్శనికతపై ఉన్న బలమైనవిశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ ప్రస్తుత పెటుబడిదారులు జెడ్ 47, ఆర్టిపి గ్లోబల్, లైట్ స్పీడ్‌తో పాటు ఆదిత్య బిర్లావెంచర్స్ కూడా ఇందులో పాల్గొంది. స్టేబుల్ మనీభారీసిరీస్ ఏ రౌండ్ చేపట్టిన పది నెలలకే ఈ ఫండింగ్ జరగడం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, బలమైన ఉరవడి, పెట్టుబడిదారుల నమ్మకానికి సూచికగా నిలుస్తోంది.9.1 శాతం వరకు వడ్డీరేట్లతో కూడిన ఫిక్స్డ్‌పాజిట్లు సహ అనేక ఫిక్స్డ్ ఆదాయ పెట్టుబడి ఆప్షన్స్, ఎఫ్‌డీలతో కూడిన పదిలమైన క్రెడిట్ కార్డు, స్టేబుల్ బాండ్స్‌ను (స్టేబుల్ బ్రోకింగ్ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహణలో) స్టేబుల్ మనీ అందిస్తోంది. 200లకు పైగాబ్యాంకుల ఎఫ్‌డీ వడ్డీరేట్లను యూజర్లు పోల్చుకోవచ్చు. కేవలం 3 నిమిషాల్లోనే డిపాజిట్స్ బుక్ చేసుకోవచ్చు.7-రోజుల ఎఫ్‌డీట్రయల్ అందుకోవచ్చు, తక్షణవిత్‌డ్రాయల్స్ పొందవచ్చు-ఇవన్నీకూడా ఎటువంటి సేవింగ్స్ అకౌంట్ తెరవకుండానే నిర్వహించు కోవచ్చు.2022లో ప్రారంభమైననాటి నుంచిస్టేబుల్ మనీదేశవ్యాప్తంగా 20 లక్షలమంది యూజర్లను సమకూర్చుకుంది.తనపరిధిలోని ఆస్తులు ఇప్పుడు రూ. 3,000 కోట్లు దాటిపోయాయి. ఒకలక్ష 9వేల మంది యూజర్లు సురక్షితమైన రాబడి కోసం స్టేబుల్ మనీ ని విశ్వసిస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

## ట్రస్ట్ బాధితులతో జిల్లా కలెక్టర్ బహిరంగ విచారణ చేపట్టాలి



**చింతపల్లి, జూన్ 13, మేజర్‌న్యూస్:** ఆదివాసి ట్రస్ట్ బాధితులతో జిల్లా కలెక్టర్ బహిరంగ విచారణ చేపట్టాలని, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్, ట్రస్ట్ బాధితుల సంఘం జిల్లా నాయకు లు, చిక్కుడు అశోక్, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం చింత పల్లి మండలం అంతర్ల గ్రామం లో ఉన్న ఆదివాసి ట్రస్ట్ కార్యాలయంలో డబ్బులు కట్టి మోసపోయిన బాధితు లు ట్రస్టు చైర్మన్ మోసానికి వ్యతి రేకంగా దర్నా కార్యక్రమం చేపట్టారు, ఇటీవల కాలంలో ట్రస్ట్ చైర్మన్ చేసిన మోసానికి వ్యతిరేకంగా ధర్నాలు, ర్యాలీ లు నిర్వహించడం జరిగింద న్నారు. ఈ క్రమంలో బాధితులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్,పి.లకు వినతి పత్రం సమర్పించారని అన్నారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఒక విచారణ టీం ను నియమించార న్నారు. ఈ క్రమంలో, శుక్రవారం విచారణ టీం అంతర్ల ట్రస్ట్ కి చేరుకో గానే బాధితులందరూ అధిక సంఖ్య లో చేరుకున్నారన్నా రు, ట్రస్టు చైర్మన్, బాలం పడాల్ తో పాటు 11 మంది సభ్యులకు మాత్రమే టీం విచారణ చేయడాన్ని, బాధిత ట్రస్టు సభ్యులతో కలిసి ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు తప్పు పట్టారు. ట్రస్టు సభ్యులు గా 250 రూపాయ లు మాత్రమే తీసుకొని దానికే రసీదు చూపించి, ఒక ఐడి రూ. 12,200 కడితే నెలకి రూ. 3000 చొప్పున, ఎన్ని ఐడీలు కడితే అన్ని 3 వేల రూపాయలు నెల, నెల ఇస్తామని, చెప్పారని,.ఈ మేరకు ఏడు తరాల వరకు మీకు డబ్బులు అందుతుం దని ట్రస్ట్ చైర్మన్ చెప్పా రన్నారు. రసీదు లేకుండా నమ్మకం తో కట్టిన డబ్బులను, ట్రస్ట్ చైర్మన్ మోసగించ డాన్ని తీవ్రంగా తప్పుపడు తున్నామ న్నారు. ఇటీవల కాలంలో ట్రస్ట్ చైర్మన్ బాలంపడాల్ పలు సమావేశాలలో ఐ డి.,ల కోసం మాట్లాడిన సందర్భాలు ఉన్నాయన్నారు. అవే ఆధారం చేసుకొని పోలీస్ అధికా రులు సుమోటో గా కేసును స్వీక రించి, బాధితులందరికీ న్యాయం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో బాధితులతో కలిసి బహిరంగ విచారణ చేపడితే అనేక విషయాలు బాధితులు వివరిస్తారని, అన్నారు .ఇలాఉండ గా బాదితు లందరూ, భూములు, బంగారాలు, తాకట్టు పెట్టి, డబ్బులు, వడ్డీలకు తీసుకొని, కట్టిన వాళ్ళు కోకో కొల్లలుగా ఉన్నారని ఇదంతా బహిరంగ విచారణలో బట్టబయలు అవుతుందని అన్నారు. కింద స్థాయి అధికారులను విచారణ అధికారు లుగా నియమించడంలో సరైన దర్యాప్తు జరగదని, బాధితులకు న్యాయం అంతకంటే జరగదని వారన్నారు, బాదితులకు జరిగిన అన్యాయం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని, అదే క్రమంలో చింతపల్లి కేంద్రంగా విచారణ చేపడితే, బాదితులకు న్యాయం జరుగుతుందని, ఈ మేరకు బాధితులు అందరినీ ,తామే తీసుకువస్తామని భరోసా ఇచ్చారు, మోస పోయిన అమాయక గిరిజన బాధితులందరికీ జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తగిన న్యాయం చేయాలని వారు కోరారు, లేదంటే బాధితులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆదివాసి ట్రస్ట్ వైస్ చైర్మన్, చిన్నబ్బాయి, కార్యదర్శి వండలం బాలయ్య, అడపా విష్ణుమూర్తి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, పాంగి ధనుంజయ్, సాగిన చిరంజీవి, గడుతూరి సత్యనారాయణ, మజ్జి రాంబాబు, మరియు ట్రస్ట్ బాధితులు పాల్గొన్నారు.

## శామ్‌సంగ్ సహకారంతో 5జీ వాణిజ్య సేవలను ప్రారంభించిన వోడాఫోన్ ఐడియా

**విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్:** ప్రముఖ టెలికాం ఆపరేటర్ వోడాఫోన్ ఐడియా (వీఐ) భారతదేశంలోని కీలక టెలికాం మార్కెట్లలో ఒకటైన మరియు "సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా" అని పిలువబడే ప్రపంచ ఐటి హబ్, బెంగళూరు ప్రాంతంలో శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కో, లిమిటెడ్ (శామ్‌సంగ్) తో భాగస్వామ్యం ద్వారా వాణిజ్యపరమైన 5జీ సేవలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. 2024 నుండి, కంపెనీలు న్యూ జనరేషన్, 5జీ నెట్‌వర్క్‌ను అమలు చేయడానికి మరియు బీహార్, కర్ణాటక మరియు పంజాబ్‌తో సహా భారతదేశంలోని ప్రధాన టెలికాం సర్కిల్‌లలో శామ్‌సంగ్ పరిశ్రమ-ప్రముఖ పరిష్కారాలతో వీఐ యొక్క లెగసీ 2 జీ మరియు 4జీ నెట్‌వర్క్‌లను ఆధునీకరించడానికి కలిసి పనిచేస్తున్నాయి. శామ్‌సంగ్‌తో ఈ భాగస్వామ్యం ద్వారా వీఐ ఇప్పటికే 2025 ఏప్రిల్‌లో చండీగఢ్ మరియు పాట్నా నగరాల్లో 5 జీ వాణిజ్య సేవలను ప్రారంభించింది. మూడు సర్కిల్‌లలో (చండీగఢ్, పాట్నా, మరియు బెంగళూరు) సజావు 5 జీ అనుభవాన్ని అందించడానికి వీఐ, శామ్‌సంగ్ యొక్క చిన్న ఫార్మ్-ఫ్యాక్టర్, ఎనర్జీ-ఎఫిషియంట్ మరియు హై ట్రాన్స్‌మిట్ పవర్ రేడియోలను విజయవంతంగా మోహరించింది. ఈ అత్యాధునిక పరిష్కారాలు వీఐ వినియోగదారులకు మెరుగైన సెల్ సామర్థ్యం మరియు శక్తి పొదుపు లక్షణాలను అందిస్తాయి, తద్వారా పచ్చదనం మరియు మరింత స్థిరమైన విధానాలతో మెరుగైన వినియోగదారు అనుభవం లభిస్తుంది. ఈ విస్తరణ కోసం, శామ్‌సంగ్ సమగ్ర రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ పరిష్కారాలను అందించింది. ఇందులో వర్చువలైజ్డ్ సెంట్రల్ యూనిట్ అని పిలువబడే బేస్ బ్యాండ్ మరియు సాఫ్ట్‌వేర్ ఫంక్షన్‌లు ఉన్నాయి.

## గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్‌ల సమాచారం

**విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ (బి.టెక్, ఎమ్.టెక్), ఫార్మశీ (బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ), ఆర్కిటెక్చర్ (బి.ఆర్క్, ఎమ్.ఆర్క్), మేనేజ్‌మెంట్ (ఎంబిఎ, బిబిఎ, బికామ్), సైన్స్ (ఎమ్మెస్సీ, బిఎస్సీ, ఎమ్‌సిఎ, బిసిఎ), లా కోర్సులు, హ్యుమానిటీస్, నర్సింగ్, ఫిజియోథెరిపి మరియు పారామెడికల్ కోర్సులలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు గాను జాతీయ స్థాయిలో ఈ నెల 22వ తేదీన ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలను (గ్యాట్-2025) నిర్వహించనున్నది.

**ఇంటర్ విద్యార్థులకు సైన్స్ డిగ్రీ కోర్సులు:** ఇంటర్మీడియట్ సైన్స్ కోర్సులతో పూర్తి చేసిన విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 4 సంవత్సరాల బిఎస్సీ(ఆనర్స్) కోర్సులు ఆడ్మిషన్ల డైరక్టర్ తెలిపారు. అలాగే 3సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిజి స్థాయిలో అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 2 సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.

**పారా మెడికల్ కోర్సులు :** వైద్య ఆరోగ్య రంగంలో పెరుగుతున్న ఉపాది అవకాశాలను దృష్టిలో ఉంచుకుని విశాఖ ప్రాంగణంలో బిఎస్సీ మెడికల్ ల్యాబోరేటరీ టెక్నాలజీ, బిఎస్సీ ఎమర్జెన్సీ మెడిసిన్, ఫిజియోథెరిపి, నర్సింగ్ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.

**కామర్స్ మరియు మేనేజ్‌మెంట్ కోర్సులు:** మేనేజ్‌మెంట్ విద్య పట్ల ఆసక్తి గల విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా యుజి స్థాయిలో బికామ్, బిబిఎ (బిజినెస్ ఎనలిటిక్స్) బిబిఎ (ఫైనాన్సియల్ మార్కెట్స్), జనరల్ బిబిఎ కోర్సులను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పిజి స్థాయిలో ఎంబిఎ కోర్సుతో పాటు వైద్య ఆరోగ్య రంగంలో నిపుణులకు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ మరియు అకాడమి ఆఫ్ హస్పటల్ మేనేజ్‌మెంట్‌తో సంయుక్తంగా ఎంబిఎ హస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కోర్సులలో ప్రవేశానికి నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రవేశ పరీక్ష గీతం అడ్మిషన్ టెస్టు (గ్యాట్-2025) ను దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాలలో ఎంపిక చేసిన 42 పట్టణాలలో నిర్వహిస్తున్నట్లు గీతం అడ్మిషన్ల డైరక్టర్ ఎమ్.జగదీష్ తెలిపారు. దీనికి సంబంధించి గ్యాట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోదలచిన వారు పూర్తి వివరాల కోసం గీతం వెబ్‌సైట్ షుఉ.స్త్రఱ్ఱుఎ.వఎబ ను పరిశీలించవచ్చునన్నారు. ఈ కోర్సులలో ప్రవేశానికి జూన్ 19వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## లిట్టిగుడలో ఉపాధి పనులు తనిఖీ

**అరకులోయ, జూన్ 13, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదలబుడు మేజరు పంచాయతీకి చెందిన లిట్టిగుడ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను స్థానిక ఎంపీడీవో ఎ. లవరాజు శుక్రవారం తనిఖీ చేశారు.గిరిజన గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి ఫీల్డ్ అసిస్టెంట్ కు పలు సూచనలు చేశారు.ఉపాధి పనులతో పాటు శ్రమ శక్తి సభ్యుల మస్తర్లను సైతం ఆయన పరిశీలించారు.307 రూపాయలకు సరిపడ పనులు శ్రమ శక్తి సభ్యులు చేశారా? లేదా? అన్న విషయాన్ని స్వయంగా తెలుసుకునేందుకు గాను ఆ పనులకు కొలతలు వేయించి కొలతల ప్రకారంగానే మస్టర్లు వేసే విధంగా చర్యలు తీసుకున్నారు.అనంతరం ఎంపీడీవో అదే గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు.బడికి పిల్లలను పంపాలని ఈ సందర్భంగా ఎంపీడీవో ఎ.లవరాజు పిల్లల తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడి కేంద్రం ఆవరణలో గల బోరింగును వినియోగంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ బోరింగు ఉపయోగంలోకి లేకపోవడం వల్ల నీటి సమస్య ఏర్పడుతోందని గిరిజనులు ఎంపీడీవో దృష్టికి తీసుకురావడంతో ఆయన పై విధంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్ అండ్ బి అధికార్ల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

### ఆర్టీసీ కంప్లెక్స్ దరిలో గోతిలో బోల్తా పడిన ఆటో



కొత్తూరు, జూన్ 13, మేజర్‌న్యూస్: కొత్తూరు మండల వ్యవసాయ కార్యాలయం ఎదురుగా, స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన ఆర్ అండ్ బి రోడ్డుకు ఏర్పడిన పెద్ద గుంతలో లగేజ్ తో వెళ్తున్న ఆటో బోల్తా పడింది. పాలకొండ -హడ్డుబంగి ఆర్ అండ్ బి రోడ్డు కు ఏర్పడిన చిన్న గోతులు అధికారులు పూడ్చక పోవడంవల్ల వాహనాల రాకపోకలతో చిన్న గుండ్లు ప్రమాదమైన గోతులు గా మారాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు కు ఏర్పడిన గోతుల్లో నీరు చేరిపోవడం తో ఎక్కడ గోతులు ఉన్నాయో తెలియక వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్నాయి. గోతులు కప్పి రహదారి మెరుగు పర్చాలని ప్రజలు గగ్గోలు పెడుతున్న ఆర్ అండ్ బి అధికార్ల చెవులకు చేరడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. అధికార్లు మాట ప్రక్కకు పెడితే కూటమి భాగస్వామ్య పార్టీ అయిన తెలుగు దేశం నాయకులు సమస్యలు పరిష్కారానికి పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. ఈ గోతులు అధికార పార్టీ నాయకులకు కన్పించడం లేదా అని, ఎవరైనా గోతుల్లో పడి మరణిస్తే ప్రజా ప్రతినిధులు స్పందిస్తారా అంటూ ఆరోపిస్తున్నారు.తాము అధికారం లోనికి వచ్చిన వెంటనే గుంతలు కప్పిసంక్రాంతి లోగా మారామత్తులు చేస్తామని ముఖ్యమంత్రి చేసిన ఈ ప్రకటన పాలకొండ -హడ్డుబంగి ,అలికాం బత్తిలి ఆర్ అండ్ బి రోడ్డు కు వర్తించవా అంటూ వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. స్థానిక యస్ సి హాస్టల్ దరిలో పాడైపోయిన రోడ్డు మరామత్తులకు నిధులు మంజూరైన ఆర్ అండ్ బి అధికారులలో కనీసం చలనం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి.

## పరిశ్రమలు తెరవకపోతే పిసి ఎంఏ ఎదుట ధర్నా తప్పదు

### కాష్యూ లేబర్ యూనియన్ అధ్యక్షులు కృష్ణ మూర్తి



పలాస, జూన్ 13, మేజర్‌న్యూస్: జీడిపరిశ్రమలు సోమవారం నుంచి తెరవకపోతే కాష్యూ అసోసియేషన్ హాల్(పిసి ఎంఏ) ఎదుట నిరవధిక ధర్నా చేపట్టనున్నామని కాష్యూ లేబర్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అంబటి క్రిష్ణమూర్తి, కార్యదర్శి ఎన్. ఈశ్వరరావులు సంయుక్తంగా ప్రకటించారు. ఈ మేరకు పలాస లో గల లేబర్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడిపరిశ్రమలు ఒడిదుడుకులు పేరుతో పరిశ్రమల యజమానులు రెండు వారాలు బంద్ చేపడుతున్నట్లు మన సంఘానికి గత నెల 29న లెటర్ ఇవ్వడం జరిగిందని, దానికి మన సంఘం తరుపున ఒక వారం మాత్రమే బంద్ చేపట్టాలని 30 తేది నుంచి మూడు సార్లు లెటర్లు ఇవ్వడం జరిగిందన్నారు. నేటికి 12 రోజులు అయినా ఇంత వరకు పరిశ్రమలు తెరవకపోవడంతో నిరుపేద కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. బంద్ ముందు రోజు యజమానులు ఎక్కువ బస్తాలు జీడిపిక్కలను బోయిలింగ్ చేసి ఒక వర్గానికి పనులు కల్పించి రెండు వర్గాలకు పనులు లేకుండా చేస్తున్నారన్నారు. నేటికి పిక్కల వొలుపులు అవుతున్నాయని,బయట గ్రామాలకు తీసుకువెళ్లి పిక్కలు వొలిపించుకుంటూ ఇక్కడ మహిళా కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాలలో పరిశ్రమలు పనిచేస్తున్నాయని, ఇక్కడే ఒడిదుడుకులు ఉన్నాయా అని ప్రశ్నించారు. బంద్ పేరుతో కొందరికి పనులు కల్పించి కొందరకు పనులు కల్పించకపోవడం సరికాదని అన్నారు. కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అందువల్ల సోమవారం పరిశ్రమలు తెరవకపోతే అన్ని వర్గాల కార్మికులు పనులకు రాకుండా అసోషియేషన్ కార్యాలయం ముందు పరిశ్రమలు తెరిచే వరకు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భీమారావు,జోగ నాగేశ్వరరావు,కోనారి రాము,జోగ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాలకు ఆశపడి...

### మోటార్ బాగుచేయాలనే నెపంతో వృద్ధురాలు పై హత్య

### హంతకుడు హరిశ్చంద్రపురం వాసే..

### హత్యను చేదించిన పోలీసులు



కోటబొమ్మాళి, జూన్ 13, మేజర్‌న్యూస్: ఈనెల 9వ తేదీన మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో జరిగిన వృద్ధురాలు హత్య కేసును పోలీసులు చేదించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధురాలు దుంపల దాలమ్మ ఆదే గ్రామానికి చెందిన బల్లి రామును మోటారు బాగుచేయటానికి రమ్మని చెప్పగా 8వ తేదీన దాలమ్మ ఇంటికి వెళ్ళిన రాము అమె ఒంటరిగా ఉండడం, విలువైన బంగారు ఆభరణాలు మెడలో ఉండటం గమనించి, బంగారు ఆభరణాలకు ఆశపడి రాము వాటిని ఎలాగైనా కాజేయాలని ఉద్దేశ్యంతో రేపు వచ్చి మోటారు బాగుచేస్తానని చెప్పి వెళ్ళిపోయి మరుసటి రోజు రాత్రి 8గంటల తరువాత ఇనుపరాడ్డుతో మృతురాలు దాలమ్మ ఇంటికి వచ్చి, టీ పెట్టమని చెప్పగా అమె టీ పెడుతుండగా అమె తలపై వెనుక నుంచి బలంగా ఇనుప రాడ్డుతో కొట్టి చంపేసి అమె మెడలోని బంగారు ఆభరణాలను దొంగిలించి పారిపోయాడు. 10వ వ తేదీ ఉదయం అమె కుమారుడు రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, ముద్దాయిని 13వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయంలో జాతీయరహదారి లోగల హరిశ్చంద్రపురం బస్సుస్టేషన్‌లో అదుపులోకి తీసుకొని అతని వద్దనుంచి రెండున్నర తులాల పుస్తులతాడును, ఇనుప రాడ్డును స్వాదీనం చేసుకున్నామని ముద్దాయిని శుక్రవారం స్థానిక కోర్టుకు హాజరు పర్చుతామని అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి సిఐ కె. శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై వి. సత్యన్నారాయణ, పోలీసులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు



పలాస, జూన్ 13, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్నా క్యాంటీన్ ల ద్వారా పేదలకు అందిస్తున్న ఆహారాన్ని అసౌకర్యం కలగకుండా వారికి అందించాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల అన్న క్యాంటీన్ ను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రామారావు మధ్యాహ్నం భోజన సమయంలో అకస్మాత్తుగా సందర్శించి,క్యాంటీన్ నిర్వహణ,పారిశుద్యం,ఆహార నాణ్యతలను నిశితంగా పరిశీలించారు.బెనిఫిషియర్స్ తో క్యాంటీన్లో ఆహార నాణ్యత,రుచులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అన్న క్యాంటీన్ కు ఆహారం కొరకు విచ్చేసిన పేద ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నాణ్యమైన ఆహారాన్ని,సేవా భావంతో అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సిబ్బందిని ఆదేశించారు.స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ఇక్కడ అన్న క్యాంటీన్ లో అందిస్తున్న ఆహార నాణ్యతను,లభ్యతను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారని,అదే రకంగా లబ్ధిదారుల ఫోన్ నెంబర్లను,ఆహార టోకెన్లను కూడా ఆన్లైన్ చేస్తున్నామని తద్వారా ప్రభుత్వం కూడా క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి,లబ్ధిదారుల ఫీడ్ బ్యాక్ ను తీసుకుంటుందని చెప్పారు.

## యోగాసనాలు జీవితంలో భాగంగా ఉండాలి

### పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కరుణ శ్రీ



శ్రీకాకుళం, జూన్ 13, మేజర్‌న్యూస్: యోగాసనాలు జీవితంలో భాగం కావాలని జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కరుణ శ్రీ వెల్లడించారు. 80 అడుగుల రహదారిలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా పై అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ రోజు ఇంటి వద్దే యోగాసనాలు చేసుకోవచ్చన్నారు. యోగాసనాలు వేయడం వలన ఆరోగ్యం మెరుగుపరచు కోవచ్చని చెప్పారు. యోగాసనాలతో వ్యాధులు దూరమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు పొండ్రంకి మురళీకృష్ణ, ఆయుష్ శాఖ నుండి చంద్రశేఖర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎఈ హరీష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది, నగర ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధులపై వివక్ష మానవ హక్కుల ఉల్లంఘనే



శ్రీకాకుళం, జూన్ 13, మేజర్‌న్యూస్: వృద్ధుల హక్కులు, సంక్షేమం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు జిల్లా కలెక్టరేట్ సమీపంలోని శాంతా అనురాగ కళ్యాణ నిలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు గౌరవ ఎం. శ్రీధర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భవిష్యత్తుకు బాటలు వేసిన వృద్ధులను కుటుంబ సభ్యులు నిర్లక్ష్యం చేస్తూ అనాథాశ్రమాలలో వదిలేస్తుండటం దురదృష్టకరం. ఇది మానవ హక్కుల ఉల్లంఘనే" అని పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు చట్టాలు, పథకాల గురించి వివరించారు. తమ జీవితాంతం వారు కుటుంబానికి చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారిని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. వృద్ధులకు ఏదైనా వేధింపులు ఎదురైతే, సంబంధిత న్యాయ సేవాధికార సంస్థను వెంటనే సంప్రదించాలని సూచించారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లు, ఫలాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టి. శివప్రసాద్, పి. దామోదర్, జి. ఇందిరా ప్రసాద్, ఆశ్రమ ఇంచార్జ్ పి. సాయి సుదర్శన్ పాల్గొన్నారు.

## జూన్ 19న జెడ్పీ స్థాయి సంఘాల సమావేశాలు

శ్రీకాకుళం, జూన్ 13, మేజర్‌న్యూస్: జిల్లాలో జూన్ 19న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాల్లో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే, జిల్లా అభివృద్ధికి సంబంధించిన అంశాలపై విస్తృత చర్చ జరగనుంది. సంబంధిత శాఖల అధికారులు, సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని సీఈవో శ్రీధర్ రాజా స్పష్టం చేశారు.

# రాష్ట్ర గవర కార్పొరేషన్ సమావేశం



**మునగపాక, జూన్ 13, మేజర్‌న్యూస్:** విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ బోర్డు మీటింగ్ నిర్వహించారు, ఈ సమావేశంలో చైర్మన్ మల్ల సురేంద్ర, బీసీ కమిషన్ ఈడి ఉమాదేవి, రఘు, ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సురేంద్ర మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో గవరరలు ఎక్కువగా ఉన్న ప్రాంతం కావున గౌరీ కళ్యాణ మండపం నిర్మించాలని తీర్మానించారు, అలాగే రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా పథకాలు, లోన్స్, ఆదరణ, వీలైనంత త్వరగా పథకాల మంజూరు చేయాలని అన్నారు, కోటను ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పెన్షన్ పెంపుదల, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, పథకాలు అమలు చేసి ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు, ఈ సమావేశంలో వేగి పరమేష్, పలమర సట్టి నాగేశ్వరరావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బొడ్డేడ గంగాధర్, ఆళ్ల మంగరాజు,విల్లూరి,హరికృష్ణ, మల్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు కూని శెట్టి రమణ



**అచ్చుతాపురం, జూన్ 13, మేజర్‌న్యూస్:** పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జన్మదిన సందర్భంగా అచ్యుతాపురం మండలం అచ్చుతాపురం గ్రామ టిడిపి అధ్యక్షులు కూనిశెట్టి రమణ శుక్రవారం ఎమ్మెల్యే రమేష్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్ ఎస్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి

**అచ్చుతాపురం, జూన్ 13, మేజర్‌న్యూస్:** పరవాడ ఫార్మసిటీలో ఎస్ ఎస్ ఫార్మా లో నిన్న అర్ధరాత్రి ఇద్దరు ఉద్యోగులు మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ చేయాలని అనకాపల్లి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఆర్. రాము డిమాండ్ ఫార్మా పరిశ్రమల్లో వరస ప్రమాదాలకు నిలయంగా మారుతుందని భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని కనీసం ఆక్సిజన్ కూడా అందుబాటులో యాజమాన్యాలు ఉంచడం లేదని ఎస్ ఎస్ ఫార్మాలో జరిగిన ప్రమాదం వెంటనే వైద్య సహాయం అంది ఉంటే కార్మికులు బతికి ఉండేవారని యాజమాన్యం కనీసం ఇండికేటర్ కూడా సాల్వెంట్ దగ్గర ఏర్పాటు చేయలేదని అన్నారు. జరిగిన ప్రమాదం పై సమగ్ర విచారణ తో పాటు యాజమాన్యం మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రమాదాలకు గల కారణాలను యాజమాన్యాలు గోప్యంగా ఉంచుతున్నాయని మండిపడ్డారు. అన్ని ఫార్మా పరిశ్రమలను హెల్త్ కేర్ సెంటర్ లో ఆక్సిజన్ ఉండేలా చర్యలు చేపట్టాలని అన్ని ఫార్మా పరిశ్రమ లో భద్రత ఆడిట్ నిర్వహించాలని అధికార యంత్రాంగం వైఫల్యం వలన ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని విలువైన మానవ ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని డిమాండ్ చేశారు.

# తల్లికి వందనం పథకంపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు వారి దిగజారుడుతనానికి నిదర్శనం



**అచ్చుతాపురం, జూన్ 13, మేజర్‌న్యూస్:** జూ(రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజక తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తల్లికి వందనం పథకంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు ఖండిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద 15 వేల రూపాయలు ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని,2 వేల రూపాయలు లోకేష్ జేబులోకి పోయే అంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో 13000 వేలు ఇచ్చారు అంటే అప్పుడు 2000 రూపాయలు జగన్మోహన్ రెడ్డికి జేబులోకి పోయాయా లేక తాడేపల్లి ప్యాలెస్ కి చేరయా అన్న విషయం వైసిపి నేతలు చెప్పాలని, జగన్ పాలలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మందికి విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుందని, కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద మరియు మధ్యతరగతి విద్యార్థులను వారి తల్లిదండ్రులను జగన్మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా అని, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తానని చెప్పి ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదివిస్తానని మేనమామగా చెబుతున్నానని చెప్పి బడుగు బలహీనవర్గాలు మరియు మైనార్టీ వర్గాలకు చెందిన 12 లక్షల మంది విద్యార్థులను భవిష్యత్తు నాశనం చేసింది మీరు కాదా అని, 2019 ఎన్నికల ప్రచారంలో మీ ఇంట్లో ఇద్దరు పిల్లలు బడికి పంపండి ఒక్కరికి 15వేల రూపాయలు చొప్పున ఇస్తామని భారతీ రెడ్డి ప్రచారం చేయలేదా అని, అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక విద్యార్థికే 13000వేలు ఇస్తామంటూ నాలుగు మడత పెట్టింది జగన్మోహన్ రెడ్డి కాదా అని, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి లబ్ధి చేకూరుస్తుంటే బెంగళూరులో కూర్చొని జగన్మోహన్ రెడ్డి గారు విషప్రచారం చేస్తున్నారని, ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి లేదా సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారం చేయడం జగన్మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని, వైసిపి హయాంలో ఈ పథకం కోసం కేవలం 5 వేల కోట్లు ఖర్చుపెడితే, కూటమి ప్రభుత్వంలో 10వేల కోట్ల మేర ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని, 2వేలు లోకేష్ బాబు కొట్టేసాడంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై జగన్మోహన్ రెడ్డి గారు సమాధానం చెప్పాలని, విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు మరియు కందిపప్పులో కూడా కమిషన్ తీసుకున్న నీచ చరిత్ర వైసిపి పార్టీదని, గత ప్రభుత్వ అమ్మబడి నిధులు ఎప్పుడు పడతాయని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు వేచి చూసేవారని, నేడు పాఠశాలల ప్రారంభమైన రోజున విద్యార్థుల తల్లులు ఖాతాల్లోకి నగదు జమ అయ్యేటట్టు విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థం అవుతుందని, విద్యార్థులకు వారు తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే జగన్మోహన్ రెడ్డి మరియు వారి పార్టీ శ్రేణులు కలలో నిప్పులు పోసుకుంటున్నారని, ఇప్పటికైనా వైసీపీ పార్టీ నాయకులు అవాస్తవాలు మాట్లాడకుండా ప్రభుత్వం చేపడుతున్న పథకాలను చూసి బుద్ధి తెచ్చుకోవాలని తెలిపారు.

## మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ నిలిపివేత

**కశింకోట, జూన్ 13, మేజర్‌న్యూస్:** మండలం లోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని అడిషనల్ బ్రేకర్ ( ఆర్ డి ఎస్ ఎస్ ) స్కీమ్ పనులు కారణంగా 14 శనివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె తుని, ఎన్ జి పాలెం, త్రిపురు వానిపాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగాం య్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదలపాలెం, కొత్తపల్లి, బుచ్చ య్యపేట, పేర్ంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరు పాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని, జి భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కొత్త అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందనీ ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ ఎస్ రామకృష్ణ తెలిపారు .ఆయా గ్రామాల పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ వినియోగదారులకు విద్యుత్ వేళలు ఉదయం 8. గంటల నుండి 10 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ ఇవ్వబడిందనీ కావున ఆయా గ్రామాల ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ సమస్యలు సత్వర పరిష్కారానికి 1912 కి కాల్ చేయండి

## లో వోల్టేజ్, విద్యుత్తు అందివ్వడానికి కృషి చేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



**నర్సీపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం కు కొద్ది రోజుల క్రితం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు కృషితో కార్యాలయం అందంగా తీర్చిదిద్దారు. గతంలో తుప్పలు డొంకలతో ముళ్లపొదలతో కార్యాలయం మొత్తం అధ్వానంగా ఉండేది. కార్యాలయం లోపలకి ఎన్నోసార్లు పాములు తేళ్లు, పురుగులు వంటివి లోపలకి రావడంతో ఉద్యోగులకు ఎంతో భయంతో పరుగులు తీశారు అద్వాన్న స్థితిలో ఉన్న కార్యాలయాన్ని చ పరిస్థితిని గమనించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు కార్యాలయం మరియు పరిసర ప్రాంగణమంతా ముల్లతృప్పలను తొలగించి క్లీన్ అండ్ గ్రీన్ గా అందంగా తీర్చిదిద్దారు. కార్యాలయానికి వచ్చేవారు ఆశ్చర్యంగా చూస్తున్నారు గత ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేని కార్యాలయం కలకలలాడుతూ కనిపించడంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు సేవలను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు సమస్యల కోసం ప్రజలు కార్యాలయం చుట్టూ తిరుగుతూ కాలం వృథా చేసుకోకుండా ప్రజల విద్యుత్ సమస్యలు పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేస్తే సిబ్బంది తక్షణమే చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. డివిజన్ స్థాయిలో విద్యుత్ సమస్యలు లేకుండా నిరంతరం విద్యుత్తు సప్లై చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. లోవోల్టజీ సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. వర్షాకాలం కావడంతో ప్రజలందరూ విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం అన్ని డివిజన్లోనూ జంగిల్ క్లియరెన్స్ చేపిస్తున్నామని ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయడానికి నిరంతరం విద్యుత్తు సప్లై చేయడానికి పూర్తిస్థాయిగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాలను మారుస్తున్నామని. అవసరమైన దగ్గర కొత్త తంబాలు వేయడానికి ప్రయత్నం చేస్తున్నామని. పాత ట్రాన్స్ఫర్లు స్థానంలో కొత్తవి మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని . విద్యుత్ సమస్యలు పై ప్రజలు నిర్భయంగా తమ వద్దకు వచ్చి సమస్యలను తెలియపరచుకోవచ్చని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు తెలిపారు.

# భార్యను కత్తితో నరికిన భర్త

### – విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న దేవి



**దేవరాపల్లి, జూన్ 13, మేజర్‌న్యూస్:** భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు తీవ్ర స్థాయికి చేరాయి. తెల్లవారుజామున భార్య నిద్రిస్తున్న సమయంలో భర్త కత్తితో నరికి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దేవరాపల్లిలోని గాలి వీధిలో భార్యాభర్తలైన కోనా రాము, కొనా దేవి నివాసం ఉంటున్నారు. వీరికి సుమారు పదహారేళ్ల కిందట వివాహం అయింది. ఒక సంవత్సరం కాలం నుంచి వీరిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి ఇంట్లో ఇరువురు గొడవలు పడ్డారు. శుక్రవారం తెల్లవారిజామున నాలుగు గంటల సమయంలో కోన దేవిని తన భర్త రాము కత్తితో నరికాడని వీరి ఇంటి పక్క ఉన్నవారు దేవి తమ్ముడు ఉరిటి కృష్ణ కు ఫోన్ చేసి చెప్పారు. కృష్ణ తన అక్క దేవి ఇంటి వద్దకు వచ్చేసరికి దేవి రక్తపు గాయాలతో పడి ఉండడాన్ని చూసి వెంటనే 108 అంబులెన్స్ లో కె. కోటపాడు ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం కోసం విశాఖ కేజిహెచ్ కు తరలించారు. ప్రస్తుతం ఆమె ప్రాణాపాయ స్థితి నుండి బయటపడి చికిత్స పొందుతుంది. దేవి తమ్ముడు కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి. మల్లేశ్వరరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్లు పంపిణీ



సంతబొమ్మాళి, జూన్ 13, మేజర్‌న్యూస్: మండలంలో మరువాడ పంచాయితీలోని ఎమ్. మరువాడ, డి. మరువాడ, ఆర్. మరువాడ పాఠశాలలో విద్యార్థులకు శ సర్పంచ్ సూరాడ. ధనలక్ష్మి మరియు విద్య కమిటీ చైర్మన్ సూరాడ. దాసురాజు లు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి దాసురాజు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని, ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాలలో కొలువులను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంట లోకేష్, మణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా టీబీ ముక్త్ భారత్



కోటబొమ్మాళి, జూన్ 13, మేజర్‌న్యూస్: మండలం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల కురుదు ఆరోగ్య ఉప కేంద్రంలో పీయం టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఇంటిన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంను వైద్యులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జాతీయ క్షయ వ్యాధి నిర్మూళన కార్యక్రమం సందర్భంగా కురుదు ఆరోగ్య ఉప కేంద్రంలో 60 సంవత్సరాలు వయస్సు పై బడిన వృద్దులకు, షుగర్ వ్యాధి గ్రస్తులు, రక్తపోటు వ్యాధి గ్రస్తులతో పాటు సుమారు 30 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్. వరుణ్, పీహెచ్‌సీ సిబ్బంది, డి. భీమారావు, డి. లక్ష్మణరావు, పి.వి. ప్రసాద్, టిబి, హెల్త్ సూపర్‌వైజర్ కె. కృష్ణారావు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస రూరల్, జూన్ 13, మేజర్‌న్యూస్: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలం రొట్టవలస రైతు సేవ కేంద్రం పరిధిలో శుక్రవారం రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నలు సాగులో కొత్త విధానాల అవలంబించి, అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయ శాఖ సూచనల మేరకు ఎరువులు, పురుగుల మందులను పంటలకు వినియోగించాలని అన్నారు. ఆధునిక వ్యవసాయ సాగు వైపు రైతుల దృష్టి సారించాలన్నారు. యాంత్రికరణకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని వాటిని పొందాలని సూచించారు. వ్యవసాయంలో డ్రోన్ల వాడకాన్ని, డ్రోన్ వినియోగం ద్వారా రైతులకు కలిగే లాభాలను వివరించారు. యాంత్రికరణ వైపు దృష్టి సారించి సాగులో అధిక దిగుబడులు పొందాలని సూచించారు. రైతులందరికీ త్వరలోనే అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న పీఎం కిసాన్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను ఈ నెల ఆఖరిలోగా రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యం, టీడీపీ ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు, టీడీపీ మండల అధ్యక్షులు అంబాలా రాంబాబు, మాజీ ఎంపీటీసీలు కిల్లి సిద్దార్థ, తాడేల రమణ, తాడేల రాజారావు, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా

### : జనసేన ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్



సారవకోట, జూన్ 13, మేజర్‌న్యూస్: సారవకోట మండలం బద్రి గ్రామంలోని హరిజనవాడను పరిశీలించిన నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా స్థానిక వీధి వాసులు తమ సమస్యలను జనసేన ఇన్చార్జ్ ప్రవీణ్ కి వివరించారు. తమ వీధికి సరైన రోడ్డు వసతి లేదని, త్రాగేందుకు త్రాగునీటి సదుపాయం లేదని, 40 గృహాలు కలిగిన ఈ కాలనీ సముదాయానికి డ్రైనేజ్ సౌకర్యం కూడా లేదని, తమ సమస్యలను ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని, వారు వాపోయారు. స్థానికులు తమ రోడ్డును సైతం ఆక్రమించుకొని వారి స్వలాభాల కోసం వినియోగించుకుంటున్నారని అధికారులకు పలుమార్లు వినతులు అందజేసిన ఎటువంటి చర్యలు చేపట్టలేదని, జనసేన ఆధ్వర్యంలో తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సమస్యలు కళ్ళారా పరిశీలించిన జనసేన ఇన్చార్జ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాలకి తన వంతు కృషి చేస్తానని కాలనీవాసులు కానీ ఇచ్చారు. జనసేన ఇన్చార్జ్ ప్రవీణ్ తో పాటు నియోజకవర్గ నాయకులు జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హెచ్ పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమం




విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: సీరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని దేశవ్యాప్త ప్రజారోగ్య చొరవలో భాగంగా "కాంకర్ హెచ్ పీవీ & క్యాన్సర్ కాన్క్లేవ్ 2025" ను విశాఖలోని హోటల్ నోవోటెల్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఇసుకపల్లి మాట్లాడుతూ హెచ్పీవీ వ్యాక్సిన్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. విదేశాల్లో ఈ వ్యాక్సిన్ పట్ల అవగాహన బాగా ప్రాచుర్యం పొందిందని, మనదేశంలో ఇంకా అంత ఆదరణ లభించలేదన్నారు. హెచ్ పీవీ వ్యాక్సిన్ యొక్క అవసరాన్ని కౌమారదశలో ఉన్నవారి తల్లిదండ్రులు గుర్తు ఎరగాలన్నారు. ముఖ్యంగా తొమ్మిదేళ్ల నిండిన బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని, తొమ్మిదేళ్ల నుంచి పాతిక సంవత్సరాలు వరకు హెచ్పీవీ వ్యాక్సిన్ మంచి ప్రభావంతో పనిచేస్తుందన్నారు. బాలికల్లో తొమ్మిదేళ్ల తర్వాత నుంచి ఎంత తొందరగా వ్యాక్సిన్ వేయిస్తే అంత ఫలితం ఉంటుందన్నారు. హెచ్ పీవీ కేవలం గర్భాశయ క్యాన్సర్‌కు మాత్రమే పరిమితం కాదని, వల్వా, యోని, పాయువు, పురుషాంగం, ఒరోఫారింక్స్ క్యాన్సర్‌లతో కూడా సంబంధం కలిగి ఉంటుందన్నారు. ఇది పురుషులు మహిళలు ఇద్దరినీ ప్రభావితం చేస్తుందన్నారు. 15 నుండి 25 సంవత్సరాల మధ్య హెచ్ పీవీ ఇన్ఫెక్షన్ గరిష్టంగా ఉన్నందున, ముందస్తు అవగాహన సకాలంలో నివారణ చర్యలు చాలా అవసరం అన్నారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న సరసమైన హెచ్ పీవీ వ్యాక్సిన్‌తో, హెచ్ పీవీ సంబంధిత క్యాన్సర్‌ల నుండి ప్రతి వ్యక్తిని రక్షించుకోగలమని చెప్పారు. వైద్య నిపుణులు నికిత హాస్పిటల్ డైరెక్టర్ & చీఫ్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ సునంద రాణి గుత్తా, ఆంధ్ర మెడికల్ కాలేజీ, కింగ్ జార్జ్ హాస్పిటల్ ప్రసూతి & గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రెడ్డి విద్యా రామ, మెడికోవర్ హాస్పిటల్ చీఫ్ నియోనాటాలజిస్ట్, విజయనగరం మెన్స్ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి సునీల్ కిషోర్ మానెమ్, నియోనాటాలజీలో ఫెలోషిప్, మదర్హుడ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్‌లో నియోనాటాలజిస్ట్ పీడియాట్రిషియన్. డాక్టర్ బుద్ధ మురళి సంతోష్ ప్రసంగించారు. వారు మాట్లాడుతూ భారతదేశం హెచ్ పీవీ సంబంధిత వ్యాధులతో, ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్‌తో గణనీయమైన భారాన్ని ఎదుర్కొంటోందన్నారు. ఇది దేశంలోని మహిళల్లో రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా మిగిలిపోయిందన్నారు. ఐసీఓ /ఐఏఆర్ సీ ఇన్ఫర్మేషన్ సెంటర్ డేటా ప్రకారం భారతదేశం ఏటా 1.23 లక్షలకు పైగా కొత్త గర్భాశయ క్యాన్సర్ కేసులను మరియు 77,000 కంటే ఎక్కువ సంబంధిత మరణాలను నివేదిస్తోందన్నారు. ఇది కాకుండా 90 శాతం వరకు ఆసన క్యాన్సర్‌లు 63 శాతం పురుషాంగ క్యాన్సర్‌లు హెచ్ పీవీ తో సంబంధం కలిగి ఉన్నాయన్నారు. ఈ సదస్సులో నగరానికి చెందిన వైద్య నిపుణుల బృందం, పలు ఆసుపత్రి నుంచి వైద్యులు, సంబంధిత రంగాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## బీజేపీ సంస్థాగతం బలోపేతానికి చర్యలు



కొత్తూరు, జూన్ 13, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగతం బలోపేతానికి చర్యలు తీసుకొంటున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. మండలంలోని వసప గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కారరావు అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో సిరిపురం ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. మండల కమిటీ ఏర్పాటు స్థానిక నేతలు కార్యకర్తల అభిప్రాయం మేరకు కమిటీ నిర్మాణం జరుగు తుందని అన్నారు. కమిటీ ఏర్పాటు స్థానిక నేతలు కార్యకర్తలు అభిప్రాయానికే విడిచి పెట్టినట్లు ఆయన అన్నారు. సమావేశం వసప గ్రామంలో ఉపాధి అక్రమాల పై సమావేశంలో చర్చించించారు. ఉపాధి కూలీలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మళ్లీ దర్యాప్తు చేసేందుకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో సంప్రదించడం జరిగిందని, అవసరమైతే మళ్లీ కలెక్టర్ ను కలసి మాట్లాడుతానని అన్నారు. కార్యకర్తలకు అండగా పని చేస్తానని అన్నారు. సమావేశంలో మండల అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, మండా రామ్మూర్తి, వలురౌతు ఆఫీసు, పళ్ళ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాద ఘటనపై టీడిపి కొవ్వొత్తుల ర్యాలీ




నరసన్నపేట, జూన్ 13, మేజర్‌న్యూస్: నరసన్నపేట టీడిపి పార్టీ కార్యాలయం నుండి పల్లిపేట జంక్షన్ వరకు అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ శుక్రవారం సాయంత్రం టీడిపి నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. విమాన ప్రమాద దుర్ఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పిస్తూ మౌనం పాటించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ప్రమాదంలో క్షతగాత్రులైన వారు త్వరగ కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు. నియోజకవర్గ సమన్వయ కర్త బగ్గు అర్చన,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు ,పోలాకి మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, బైరి భాస్కర్ రావు ,మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు,పార్లమెంట్ అధ్యక్షులు బలగ ప్రహర్ష మహిళ సభ్యులు పాల్గొన్నారు.

## స్కోడా ఆటో ఇండియా నెట్వర్క్ విస్తరణ



విశాఖపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్: ఈ 2025 ఏడాది స్కోడా ఆటోకు ప్రపంచవ్యాప్తంగా ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. భారతదేశంలో 130 ఏళ్ల గొప్ప చరిత్రను, 25 ఉత్తేజకరమైన ఏడాదులను వేడుకగా ఆచరించుకుంటోందన్నారు. వినియోగదారులకు దగ్గరగా ఉండే వ్యూహంపై ఆధారపడి, స్కోడా ఆటో ఇండియా భారత మార్కెట్లో ఊపును పెంచేందుకు కీలకమైన బ్రాండ్, ఉత్పత్తి, నెట్‌వర్క్



కస్టమర్ కేంద్రీకృత చొరవలను విస్తరించిందన్నారు. ఐరోపా వెలుపల స్కోడా ఆటోకు భారతదేశం అత్యంత ముఖ్యమైన వృద్ధి మార్కెట్. బలమైన ఉద్దేశంతో, స్పష్టమైన దృష్టి కోణం, అమలులో చురుకుదనంతో దృఢమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న బ్రాండ్‌ను నిర్మించడంపై మేము దృష్టి సారించామన్నారు. మా ఉత్పత్తిని మరింత వ్యూహాత్మకంగా వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను, ఆకాంక్షలను నెరవేర్చేలా ఉంటూ, మా పురోగతి ప్రయాణాన్ని మరింత వేగంగా ముందుకు తోడ్కొని వెళ తుందన్నారు. మేము వినియోగదారులకు దగ్గరవుతున్నాము. వ్యూహాత్మకంగా మా నెట్‌వర్క్‌ను విస్తరించుకుంటూ, నాణ్యత, భద్రత మరియు విలువల మా వారసత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్నామన్నారు. మా అన్ని వ్యాపార ప్రాధాన్యతలలో వాహన చక్రాలు ప్రయాణిస్తుండడంతో, భారతదేశంలో ముందుకు సాగుతూ, మేము బ్రాండ్‌ను గణనీయంగా బలోపేతం చేసే ఏడాదిగా 2025ను మార్చుకున్నాము" అని వివరించారు.

## మొదటి వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకున్న షవర్ మినోస్ మల్టీ క్యూజన్ ఫ్యామిలీ రెస్టారెంట్




**పరవాడ, జూన్ 13, మేజర్‌న్యూస్:** లంకెలపాలెం–అనకాపల్లి రహదారిలో ఏడాది క్రితం ఘనంగా ప్రారంభమైన షవర్మినోస్ మల్టీక్యూషన్ ఫ్యామిలీ రెస్టారెంట్ శుక్రవారంతో మొదటి వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకుంది. . ఏడాది క్రితం అందుబాటులోకి వచ్చిన ఈ రెస్టారెంట్ కుటుంబ సమేతంగా పెళ్లి భోజనం చేయాలనుకునేవారికి అవసరమైన అన్న వంటకాలను, సౌకర్యాలను రెస్టారెంట్ యజమాని శ్రావణ్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆంధ్ర వంటకాలతో పాటు, సౌత్ ఇండియా వంటకాలను కూడా భోజన ప్రియుల కోసం అందుబాటులో ఉంచారు. దీంతో తక్కువ కాలంలోనే ఫ్యామిలీ రెస్టారెంట్ గా పేరుగాంచింది. రెస్టారెంట్ ని పూల మొక్కలు, ఎల్ఈడి స్క్రీన్ వంటి అధునాతన సౌకర్యాలతో అందంగా అలంకరించడంతో పలువురుని ఆకట్టుకుంటుంది. మాంసాహారం, శాకాహార వంటకాలను, తయారికి నిపుణులైన వంట మాష్టార్లును నియమించడం వలన రుచికరమైన వంటలను భోజన ప్రియులు ఆస్వాదిస్తున్నారు. పొట్లం బిర్యాని, చికెన్ దమ్ బిర్యాని,ఫ్రై పీస్ బిర్యాని ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల వంటలు చేస్తున్నారుచైనీస్, థాయ్ జపనీస్, వంటకాలతో పాటు తెలుగు ప్రజలు ఇష్టంగా తినే అన్ని రకాల వంటలను భోజన ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటు ధరలోనే అందించడం తమ ప్రత్యేకమని రెస్టారెంట్ యజమాని శ్రావణ్ వెల్లడించారు. రానున్న రోజుల్లో సవర్మినోస్ మరిన్ని వంటలను అందుబాటులోకి తీసుకువచ్చి మరింత అభివృద్ధి చెందాలని ఆ సిద్ధం.

## భార్య కనిపించట్లేదని భర్త పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**ఆనందపురం, జూన్ 13, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల గొట్టిపల్లి కల్లాలు గ్రామానికి చెందిన తొరోటు రవి తన భార్యదేవిక కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.వివరాల్లోకి వెళితే, దేవిక (25) తన మామ ఆది బాబుతో కలిసి బ్యాంకు పనిమీద ఆనందపురం వెళ్లింది. ఆ సమయంలో దేవిక ఒక దుస్తుల దుకాణానికి వెళ్లి, తన మామను రోడ్డు పక్కన ఉండమని చెప్పింది. అలాగే, ఆయన ఫోన్ కూడా తనతో తీసుకెళ్లింది. కొద్దిసేపటికి భర్త రవికి ఫోన్ చేసి టైలర్‌కు డబ్బులు చెల్లించాలంటూ ఫోన్‌పే చేయమని చెప్పింది.అయితే, ఆ తరువాత ఆమె తిరిగి రాకపోవడంతో ఆది బాబు ఈ విషయాన్ని రవికి చెప్పాడు. ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో రవి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.౦౦ ఈ కేసుని ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లికి వందనం ఎన్ పి సి ఐ ఖాతా లింకు తప్పనిసరి

### జిల్లాలో 1360 మంది విద్యార్థులు ఇప్పటికీ లింకు చేయలేదు



**శ్రీకాకుళం, జూన్ 13, మేజర్‌న్యూస్:** తల్లికి వందనం పథకం ప్రయోజనాలను విద్యార్థులు సకాలంలో పొందాలంటే తమ బ్యాంకు ఖాతాలను జాతీయ చెల్లింపుల సంస్థ(ఎన్ పి సి ఐ)తో అనుసంధానం చేయించుకోవడం అత్యవసరమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. షెడ్యూల్డు కులాల 9వ, 10వ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులకు అందే నిధులను వారి తల్లుల ఖాతాల్లోకి జమ చేయనున్నారు. అంతేకాక, ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నిధులు వారి వ్యక్తిగత ఖాతాల్లోకి జమ కానున్నాయి.ఈ నేపథ్యంలో తల్లులు మరియు విద్యార్థులు తమ ఖాతాలను వెంటనే జాతీయ చెల్లింపుల సంస్థతో అనుసంధానం చేయించుకోవాలని ఆయన సూచించారు. ఇంకా ఖాతా లేకపోతే తపాలా కార్యాలయంలో పోస్ట్ కార్యాలయ ఖాతా తెరచి, దానిని కూడా తగిన విధంగా అనుసంధానం చేయించుకోవాలన్నారు.జిల్లాలో ఇప్పటికీ 1360 మంది విద్యార్థులు ఖాతాలను అనుసంధానం చేయించుకోలేదని కలెక్టర్ తెలిపారు. పథకం ద్వారా లబ్ధి పొందాలంటే ఖాతా అనుసంధానం తప్పనిసరిగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## అమ్మలకు అపురూప కానుక తల్లికి వందనం



**భీమునిపట్నం, జూన్ 13, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సూపర్ సిక్స్ పథకంలో భాగంగా గురువారం విడుదల చేసిన తల్లికి వందనంతో విద్యార్థుల తల్లుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. తల్లికి వందనం అమలుపై భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో గంటా నూకరాజు మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో ఎంత దారుణమైన ఆర్థిక పరిస్థితులు ఉన్నా అక్కా, చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం అమలు చేయడం శుభపరిణామమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం కూటమి ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకం ద్వారా ఒక బిడ్డ ఉన్న తల్లులు 18,55,760 మంది, ఇద్దరు బిడ్డలు ఉన్న తల్లులు 14,55,322 మంది, ముగ్గురు పిల్లలు ఉన్న తల్లులు 2,10,684 మంది, నలుగురు పిల్లలు ఉన్న తల్లులు 20,053 మంది ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి 15,000 రూపాయలు చొప్పున ఇస్తామని మాట ఇచ్చారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు 67,27,164 మంది పిల్లలకు 10,091 కోట్ల రూపాయలతో లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. ఇలాంటి ఆర్థిక సంక్షోభంలో కూడా వేలకోట్లు ఖర్చుపెట్టి పథకాన్ని అమలు చేయడం కత్తిమీద సామేనని అన్నారు. అయినా ఎక్కడా రాజీ పడకుండా చిత్తశుద్ధితో అమలు చేయడం కూటమి సర్కార్ గొప్పతనమని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ కు, స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావులకు మరియు జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ లకు నాయొక్క విజ్ఞప్తి అని అన్నారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్వాకం కారణంగా కొంతమంది పేదలకు 1,000 గజాలు స్థలం ఉందని, ఫోర్ వీలర్ ఉందని, పరిమితికి మించి ఆదాయం ఉందని, ఆదాయపన్ను కడుతున్నారని దొంగ చాకులు చూపించి సంక్షేమ పథకాలు ఆపేశారని అన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం వీరికి ఇటువంటి ఆస్తులు ఏమైనా ఉన్నాయా? అని సంబంధిత అధికారులతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, జలగడుగుల మురళి, పైడిపల్లి నర్సింగరావు, రాజగిరి రమణ, వియ్యపు పోతురాజు, కాళ్ళ రామ కృష్ణారావు, కనకల సన్యాసినాయుడు, శంకర్ రెడ్డి, చింతకాయల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో మందులు పంపిణీ



**చీపురుపల్లి జూన్ 13 మేజర్ న్యూస్:** మండలంలోని పత్తికాయ పాలవలస వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు జన్మదినోత్సవ సందర్భంగా శ్రీకాకుళం జేమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు రోగులు ఉచితంగా పరీక్షలు జరిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ, సుమారు రెండు వందల మందికి వరహాలనాయుడు చేతులు మీదగా ఉచితంగా మందులు పంపిణి చేశారు. అనంతరం గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బాపూజీ వృద్ధాశ్రమలో వృద్ధులకు పండ్లు రొట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించారు. సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాల్లో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వలిరెడ్డి యువసేన, కోరుకొండ దాలయ్య, ఇప్పిలి రాము, రెల్లి శివ, రెల్లి వెంకటేష్, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, గవిడి రామకృష్ణ, కె. రామకృష్ణ, నాగ చైతన్య, వెంకీ, బుంగ సంతు, రాజేష్, జేమ్స్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి

### – విద్యుత్ బిల్లులు తగ్గించుకోండి
### – ఏ డి ఈ పార్థసారథి



**గాజువాక, జూన్ 13, మేజర్‌న్యూస్:** గృహ విద్యుత్ వినియోగ దారులు సోలార్ రూ ఫ్ టాప్ ను నిర్మించుకొని విద్యుత్ ను ఆదా చేసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏ.డి.ఈ పార్థసారథి సూచించారు . శుక్ర వారం 72 వ వార్డు చైతన్య నగర్ లో ని గౌతమ బుద్ధ గ్రంథాలయ సమావేశమందిరంలో సోలార్ రూ ఫ్ టాప్ పై గృహ యజమానులతో అవగా హన కార్యక్రమం జరిగింది . అవగాహన కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్ ఏ.జె స్టాలిన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా సోలార్ రూ ఫ్ టాప్ నిర్మించు కుంటే విద్యుత్ ఆదా అవుతుందని అన్నారు ప్రతి గృహ యజమాని గృహం పై సోలార్ ను నిర్మించుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమం లో సోలార్ రూ ఫ్ టాప్ కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమం లో ఏ ఈ రామకృష్ణ, వార్డు టిడిపి అధ్యక్షులు ఏ.లక్ష్మణ్ రావు, వార్డు ప్రతినిధులు ఎస్.వి.సుబ్బారావు, వేంకటేశ్వర రావు, గ డ సా ల అప్పారావు పాల్గొన్నారు

## శిథిలమైన పోతంగి పంచాయతీ కార్యాలయం



**డుంబ్రిగుడ, జూన్ 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం పోతంగి గ్రామపంచాయతీ కార్యాలయ భవనం పూర్తిగా శిథిలమైందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. సింహాచలం అన్నారు. మండల కేంద్రంలోని పోతంగి గ్రామ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న పోతంగి పంచాయతీ కార్యాలయం పూర్తిగా శిథిలమైందని, పై పెచ్చులు ఊడిపోవడం వల్ల ఏ సమయంలో ఏం జరుగుతుందోఊహించలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. దీంతో ప్రతిక్షణం భయం భయంతోపంచాయతీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. శిథిలమైన పంచాయతీ కార్యాలయ భవనం చిన్నదిగా ఉండడం వల్ల సిబ్బంది కూడా పలు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం అయిందని దీంతో నిత్యం కురిసే వర్షాలకు శిథిలమైన భవనంలో సిబ్బంది ఉండేందుకు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. నిర్మిస్తున్న నూతన సచివాలయ భవనం ప్రారంభ దశలో నిలిచిపోయిందని చెప్పారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ప్రారంభ దశలో నిలిచిపోయిన నూతన సచివాలయ భవన నిర్మాణ పనులు మొదలుపెట్టి తక్షణమే నూతన సచివాలయం ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లుల ఖాతాలోకి తల్లికి వందనం డబ్బులు ఆనందం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

**లక్కవరపుకోట, జూన్ 13, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం పేరుతో ఎంతమంది విద్యార్థులు ఒక ఇంట్లో చదువు తుంటే అంతమందికి 15 వేల రూపాయలు తల్లుల ఖాతాలో వేస్తామని ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం 13 వేల రూపాయలు తల్లుల ఖాతాల్లో వేయడం జరిగింది దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు అయితే 15000 వేస్తామని చెప్పి 13000 వేయడం పట్ల ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి దీనిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది అయితే పాఠశాల ప్రారంభ సమయంలో తల్లుల ఖాతాల్లో డబ్బులు వేయడం వలన పుస్తకాలు కొనుక్కోవాడానికో ఫీజులు కట్టుకునేందుకో పేద కుటుంబాల తల్లిదండ్రులకు ఎంతో ఆసరాగా ఉంటుందని ప్రతి ఏడా ఇదే సమయానికి తల్లులు ఖాతాలో డబ్బులు వేస్తే బాగుంటుందని తల్లిదండ్రులకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు